సాక్షి 24/7

కృష్ణాజిల్లా

ఆదివారం 27-8-2017

WEEKEND

ప్రేమ పావురం



■ గణపయ్యకు జన నీరాజనం



వినాయక చవితి వేడుకలు జిల్లాలో వైభవంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా వినాయకుడి ప్రతిమలు ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. విజయవాడ జింఖానా మైదానంలో ప్రతిష్టించిన భారీ మట్టి వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు శుక్ర, శనివారాల్లో పెద్ద ఎత్తున తరలివచ్చారు.

లోపలి పేజీల్లో

■ వెంకయ్యకు ఘన స్వాగతం



ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి రాజధానికి వచ్చిన వెంకయ్య నాయుడుకు శనివారం ఘన స్వాగతం లభించింది. ఆయనకు గన్నవరం ఎయిర్‌పోర్టులో గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు స్వాగతం పలికారు.

8లో



నృత్య యజ్ఞం

■ అన్నమయ్య సంకీర్తనలతో చిన్నారులు నృత్య యజ్ఞం చేశారు. కీర్తన వెంట కీర్తనలు, లయ విన్యాసాలు, చిరుమువ్వల సవ్వడితో విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియం పరవశించింది. అన్నమాచార్యులు రచించిన 125 కీర్తనలకు 350 మందికి పైగా వివిధ ప్రాంతాల చిన్నారులు అద్భుతంగా నృత్యాలను ప్రదర్శించారు.

19లో

■ వరికి ఊపిరి



వరుణుడు కరుణించాడు. వాడుబట్టిన వరి పైరుకు ఊపిరి పోశాడు. రైతుల ఆశలను సజీవంగా ఉంచాడు. రెండు రోజులుగా జిల్లా అంతటా వర్షాలు కురుస్తుండటంతో వరి, పత్తి పంటలకు మేలు కులుగుతుందని రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. జిల్లాలో గత రెండు రోజుల్లో 26.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మరో రెండు రోజులు వర్షాలు కురిస్తే పైరు బాగా ఎదుగుతుందని చెబుతున్నారు.

2లో

టీడీపీ నేతల మధ్య చైర్మన్‌గిరి చిచ్చు

■ గొల్లపూడి మార్కెట్ యార్డు చైర్మన్ పదవి విషయంలో ఇద్దరు ఎమ్మెల్యేల పట్టు

7లో

హామీలు విస్మరించిన సీఎం చంద్రబాబు

■ విజయవాడ చేరుకున్న అగ్రిగోల్డ్ ఏజెంట్లు, బాధితుల వెల్ఫేర్ అసోసియేషన్ బస్సుయాత్ర

20లో

బతుకు 'భారం'



కూటి కోసం కోటి విద్యలు అన్నట్లు... ఈ కళాకారులు కూడా ఊరేగింపుల్లో చింపాంజీ వేషాలు వేస్తుంటారు. అందుకు తగినట్లుగా చింపాంజీ ఆకృతిలో ఉన్న బరువైన దుస్తులను ధరిస్తారు. జంతువులా కదులుతూ పిల్లలను ఆడిస్తారు. పిల్లల చిరునవ్వులను చూసి ఎంత బరువైనా భరిస్తారు. తమ కష్టాలను మరిచిపోతారు. ఉక్కపోతతో ఉక్కిపోతారు. అయితే, ఒక్కసారి వేషం మార్చిన తర్వాత ఊపిరి పీల్చుకుంటారు. తమకు కూడు పెడుతున్న దుస్తులను కష్టమైనా... ఇలా జాగ్రత్తగా కార్యక్రమం వద్దకు తీసుకెళ్తారు. పని ముగిశాక ఇంటికి చేర్చుకుంటారు. (ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడికి స్వాగతం సందర్భంగా శనివారం ఎయిర్‌పోర్టు వద్ద కనిపించిన చిత్రమిది)

- ఫొటో : కందుల చక్రపాణి

వరికి ఊపిరి

- రెండు రోజుల్లో 26.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- మరో రెండు రోజులు వర్షం కురిసే అవకాశం
- అవనిగడ్డలో అత్యధికంగా 90.0 మిల్లీమీటర్ల వర్షపాతం



పచ్చగా కళకళలాడుతున్న వరి పైరు

మచిలీపట్నం :

వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. మరో రెండు రోజులపాటు కోస్తా తీరం వెంబడి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గత రెండు రోజుల్లో జిల్లా సగటు వర్షపాతం 26.1 మిల్లీమీటర్లుగా నమోదైంది. శుక్రవారం అవనిగడ్డ లో అత్యధికంగా 90.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా కంకిపాడులో 1.4 మిల్లీమీటర్లు కురిసింది. కాలువల ద్వారా సాగు నీరు సక్రమంగా అందని నేపథ్యంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వరినాట్లు పూర్తి చేసిన పొలాలకు కొంతమేర ఊపిరి పోసినట్లయ్యింది. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిస్తే వరికి ఈ వర్షాలు మరింత మేలు చేస్తాయని రైతులు, వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

దిగువకు సాగునీరు

రెండు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో ఎగువ ప్రాంత రైతులు సాగు నీటి వినియోగాన్ని తగ్గించారు. దీంతో శివారు ప్రాంతాలకు కాలువల ద్వారా సాగునీరు కొంత మేర విడుదలైంది. జిల్లా వ్యాప్తంగా 5.87 లక్షల ఎకరాల్లో వరిసాగు జరగాల్సి ఉండగా, ఇప్పటి వరకు 4.90 లక్షల ఎకరాల్లో సాగు చేసినట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. జూన్ నుంచి ఆగస్టు 26వ తేదీ వరకు 486.8 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం కురవాల్సి ఉండగా, 506.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ నెలలో ఆశించిన మేర వర్షాలు కురవకపోయినప్పటికీ రైతులు ఆయిల్ ఇంజిన్లు, బోర్లను ఉపయోగించి వరినాట్లను పూర్తి చేశారు. నాలుగు రోజుల కిందట వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో వరిపైరు ఎదుగుదల లోపించింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పైరు ఎదుగుదలకు దోహదం చేస్తాయని రైతులు చెబుతున్నారు. మరో నాలుగైదు రోజులపాటు వర్షాలు కురిస్తే వరి, ఇతర పంటలకు మేలు జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

పత్తికి మేలు...

ఇప్పటి వరకు జిల్లాలో 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. పశ్చిమ కృష్ణాలోని జగ్గయ్యపేటలో 18.2 మిల్లీ మీటర్లు, వత్సవాయిలో 49.4, పెనుగంచిప్రోలు 34.4, నందిగామలో 14.2, చందర్లపాడులో 16.0, కంచికచర్లలో 15.2, వీరులపాడులో 19.4, ఇబ్రహీంపట్నంలో 62.0, జి.కొండూరులో 32.4 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. ఈ వర్షం ప్రభావంతో పత్తి పైరుకు మేలు జరుగుతుందని రైతులు చెబుతున్నారు. మిరపసాగు వేగవంతం అవుతుందని, కూరగాయలు, చెరకు పంటలకు కూడా ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేయాలి

గుంటూరు ఎడ్యుకేషన్: ఉర్దూ భాషాభివృద్ధికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఉర్దూ పాఠశాలల గుంటూరు రేంజ్ ఉప తనిఖీ అధికారి షేక్ ఎండీ ఖాసీం పేర్కొన్నారు. గుంటూరులో జరిగిన ఉర్దూ భాషా పండిట్‌ల సమీక్షా సమావేశంలో ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



కృష్ణలంక (విజయవాడ తూర్పు) : వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా ప్రకాశం బ్యారేజీ దిగువన అప్రాన్ సమీపంలో నిమజ్జన ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్, సౌత్ జోన్ ఏసీపీ శ్రీనివాసరావు, కృష్ణలంక సీఐ చంద్రశేఖరరావు శనివారం రాత్రి పరిశీలించారు. నిమజ్జనం సమయంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పండుగ వేళ విషాదం

- అదుపు తప్పిన బైక్
- ఆర్టీసీ బస్సు కింద పడి బాలిక మృతి
- ఇంకో సంఘటనలో మేస్త్రి మృతి

రామవరప్పాడు(గన్నవరం) : ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో వెనుక కూర్చున్న బాలిక ఆర్టీసీ బస్సు కింద పడి మృతి చెందిన సంఘటన శనివారం రామవరప్పాడులో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం... కొంగన మల్లికార్జున రావు, భవానీ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వీరిలో పెద్ద కుమార్తె భావన ఎనికేపాడు విజ్ఞాన్ విహార్ పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. వీరు గతంలో రామవరప్పాడు రైవస్ కాలువ వెంబడి నివాసం ఉండేవారు. రహదారి విస్తరణలో భాగంగా ఇక్కడి నివాసాలు తొలగించి వీరికి జక్కంపూడిలో గృహాలు కేటాయించారు. అప్పటి నుంచి వీరు జక్కంపూడిలో నివాసం ఉంటున్నారు. మల్లికార్జునరావు సోదరుడు ఆదినారాయణరెడ్డి గ్రామంలోని రాజుల బజార్‌లో నివాసం ఉంటున్నాడు. పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో మల్లికార్జునరావు కుమార్తెలు రెండు రోజులుగా గ్రామంలోనే ఉంటున్నారు. మధ్యాహ్నం గ్రామంలో జరిగిన అన్నసమారాధాన కార్యక్రమంలో భోజనం చేసిన తర్వాత ద్విచక్రవాహనంపై ఇద్దరు కూతుళ్లను ఎక్కించుకుని జక్కంపూడికి బయలుదేరారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపైకి రాగానే బైక్ అదుపు తప్పి ఏలేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఢీ కొంది. ప్రమాదంలో చిన్నకుమార్తె, మల్లికార్జునరావు ఒక పక్కకు పడిపోగా, భావన నేరుగా బస్సు టైరు కింద పడిపోయింది. బస్సు చక్రాలు తలపైకి ఎక్కడంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. కళ్లెదుటే కూతురు చనిపోవడంతో మృతురాలి తండ్రి, సోదరి కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


భావన మృతదేహం

భార్యకు భోజనం ఇచ్చేందుకు వెళ్లి...

రామవరప్పాడు : వినాయక చవితి పండుగ పర్వదినాన ఓ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. భోజనం తీసుకురావడానికి వచ్చి ప్రమాదవశాత్తూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సేకరించిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్, రసూల్‌బీ భార్యాభర్తలు. హుస్సేన్ తాపీ పనిచేస్తుండగా, భార్య రసూల్‌బీ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తుంది. హుస్సేన్ అత్త సైదాబీ కూడా ఇదే పంచాయతీలో కార్మికురాలుగా పని చేస్తుంది. వినాయక చవితి రోజు విధి నిర్వహణలో ఉన్న భార్యకు భోజనం ఇవ్వడానికి హుస్సేన్ వెళ్లాడు. వాటర్ ట్యాంక్ సమీపంలో చెత్తను ట్రాక్టర్‌కు ఎత్తుతున్న భార్యకు భోజనం అందించాడు. అదే సమయంలో ట్రాక్టర్ టిప్పర్ కిందకు దిగకపోవడంతో బోల్టు అడ్డువచ్చిందని చెప్పడంతో దాని కిందకు వెళ్లి సరిచేసే ప్రయత్నం చేశాడు. ఒక్కసారిగా టిప్పర్ హుస్సేన్‌పై పడింది. తలకు గాయమవ్వడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతుడి కుటుంబసభ్యులను విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తామన్నారని ఉపసర్పంచి కొల్లా ఆనంద్‌కుమార్ చెప్పారు.


ప్రమాదంలో మృతి చెందిన హుస్సేన్

ట్రక్కు మీద పడి డ్రైవర్ మృతి


మృతుడు సతీష్

బలుసుపాడు(జగ్గయ్యపేట) : అక్రమంగా డంప్ చేసిన ఇసుకను అవసరానికి తీసుకెళ్లేందుకు ట్రాక్టర్ ట్రక్కులో లోడ్ చేస్తుండగా డ్రైవర్ మృతి చెందిన ఘటన గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేకల సతీష్ (27) కొంత కాలంగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కొందరు అక్రమార్కులు ఇసుకను డంప్ చేసి ఉంచారు. గ్రామంలో ఒకరికి ఇసుక అవసరం కావటంతో సతీష్ ట్రాక్టర్‌ను తీసుకెళ్లి ట్రక్కులోకి లోడ్ చేయిస్తున్నాడు. ఈ క్రమంలో ట్రక్కు ఎత్తులో ఉండటంతో చింతకాయ బోల్టు ఊడి ట్రక్కు పక్కనే ఉన్న సతీష్‌పై పడింది. స్థానికులు గుర్తించి వైద్య నిమిత్తం విజయవాడ తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు. చిల్లకల్లు ఎస్ఐ షణ్ముకసాయి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇసుకను మృతుడు అధికార పార్టీకి చెందిన జెడ్పీటీసీ గృహానికి తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

ప్రేమికుడి ఆత్మహత్య

పామర్రు: పెళ్లి చేసుకోమని ప్రియురాలి కుటుంబసభ్యులు ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురైన ప్రేమికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై శనివారం కేసు నమోదైయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బల్లిపర్రు గ్రామానికి చెందిన జుఝువరపు ఆలేష్ బాబు(21) కంకిపాడు మండలం దావులూరుకి చెందిన రమ్య కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. రమ్య తల్లిదండ్రులు తమ కుమార్తెను వివాహం చేసుకోవాలని ఆలేష్‌బాబును కోరారు. ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున మనస్తాపానికి గురైన అతను ఈనెల 23న పురుగు మందు తాగాడు. విషయాన్ని గ్రహించిన కుటుంబసభ్యులు మచిలీపట్నంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యసేవలు పొందుతూ శుక్రవారం వైద్యశాలలో మృతి చెందాడు. మృతుడి సోదరుడు మస్తాన్‌రావు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ఎన్‌వీ కోటేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యుల నిర్లక్ష్యం వల్లే సింధుపావని మృతి


సబ్‌కలెక్టర్ హరీష్ వద్ద అవేదన వ్యక్తం చేస్తున్న సింధుపావని తాత శివ

- తాత పజ్జూరు శివ ఆరోపణ
- న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి

జి.కొండూరు : విజయవాడ ప్రభుత్వ వైద్యశాల వైద్యుల నిర్లక్ష్యం వల్లనే తన మనుమరాలు మృతి చెందిందని సింధుపావని తాత పజ్జూరు శివ సబ్‌కలెక్టర్ హరీష్ వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. సింధుపావని మృతి నేపథ్యంలో సబ్ కలెక్టర్ హరీష్, డీఎంహెచ్‌ఓ టీవీఎస్ఎన్ శాస్త్రితో కలిసి జి.కొండూరు గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. సబ్‌కలెక్టర్ హరీష్ జి.కొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తుండగా అక్కడికి చేరుకొన్న శివ మాట్లాడుతూ తమ మనుమరాలిని 23వ తేదీ సాయంత్రం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు ఎవరూ పట్టించుకోలేదని, కాంపౌండర్లు వైద్యం అందించడం వల్లనే మృతి చెందిందని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి తమ కుటుంబానికి న్యాయం చేయాలని సబ్‌కలెక్టర్‌ను కోరారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. డీఎంహెచ్‌ఓ టీవీఎస్ఎన్ శాస్త్రి మాట్లాడుతూ సింధుపావని డెంగీ లక్షణాలతో చనిపోలేదన్నారు. ఆమెకు జరిపిన పరీక్షలలో డెంగీ లక్షణాలు కనిపించలేదన్నారు. మైలవరం మండలంలోని బొర్రాగూడెం గ్రామానికి చెందిన ఓ మహిళ జ్వరంతో మైలవరంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు వెళ్తే అక్కడి వైద్యుడు డెంగీ జ్వరం అని చెప్పి ప్లేట్‌లెట్స్ ఎక్కించినట్లు సదరు మహిళ డీఎంహెచ్‌ఓ దృష్టికి తీసుకు వచ్చింది. డీఎంహెచ్‌ఓ శాస్త్రి స్పందిస్తూ సదరు మహిళకు వైద్యం అందించిన వ్యక్తి హోమియో వైద్యుడని, అల్లోపతి వైద్యం చేయడానికి అర్హుడుకాదని పరీక్షలు చేయకుండానే డెంగీ జ్వరం అని నిర్ధారించినందుకు విచారణ జరిపి ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ తిరుపతిరావు, జిల్లా మలేరియా అధికారి ఆర్.ఆదినారాయణ, డీపీవో ఆనంద్‌బాబు, తహసీల్దార్ సుధారాణి, డీఎల్‌పీఓ చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ల బాలికపై లైంగిక దాడి

పోరంకి (పెనమలూరు) : చిన్నారిపై యువకుడు లైంగిక దాడి చేయడంతో పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఒడిశా మల్కన్‌గిరి ప్రాంతం ఎంవీ 93 గ్రామానికి చెందిన భార్యాభర్తలు కానూరు వందడుగుల రోడ్డులో ఓ అపార్టుమెంట్ వద్ద పనికి వచ్చారు. వీరికి మూడేళ్ల కుమార్తె ఉంది. అతను తాపీ మేస్త్రీగా పనిచేస్తాడు. వీరితోపాటు ఒడిశాకు చెందిన 10 మంది కార్మికులు కూడా వచ్చారు. వీరికి బాలిక తల్లి భోజనం వండి పెడుతుంది. ఈనెల 25వ తేదీన ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో అతని వద్ద పనిచేస్తున్న రాబిన్‌బిస్వాస్ వచ్చి ఆడించటానికి బాలికను తీసుకెళ్లాడు. కుమార్తె ఎంతకూ రాకపోవడంతో తల్లిదండ్రులు అనుమానంతో అపార్టుమెంట్ వెనక్కి వెళ్లి చూశారు. అక్కడ కుమార్తె ఏడుస్తూ కనిపించింది. అప్పటికే ఆమెకు రక్తస్రావం జరుగుతుండడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిన్నారిని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతానికి వివాహిత మృతి


మృతురాలు లావణ్య

కోడూరు (ముదినేపల్లి రూరల్) : బోరింగ్ పంపు మోటారు స్విచ్ ఆన్‌చేయడానికి వెళ్లిన ఓ వివాహిత విద్యుత్‌షాక్‌నకు గురై మృతి చెందిన ఘటన ముదినేపల్లి మండలం కోడూరులో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన వల్లభనేని శేషుబాబు, లావణ్య దంపతులు. వీరికి ఇరువురు సంతానం. ఇంటి వద్ద మోటారు స్విచ్ వేయడానికి లావణ్య (38) వెళ్లింది. ఒక్కసారిగా షాక్ కొట్టడంతో ఆమె మృతిచెందింది. ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ముదినేపల్లి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కైకలూరు : బి.శ్యామలరాజు - 9010855504 ; ముదినేపల్లి రూరల్ : జి. రామ్మోహనరావు -9705580373 ; మండవల్లి : బీవీ వీరాంజనేయులు - 9010855536



మీ కోసం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్ తేదీ	సరఫరా తేదీ
సారథి	26-08-17	1-09-17
శ్రీనివాస	26-08-17	1-09-17
కనకదుర్గ	26-08-17	1-09-17
శ్రీవాణి	26-08-17	1-09-17
శ్రీనివాసా (ముదినేపల్లి)	26-08-17	1-09-17
శివశివాణి	26-08-17	1-09-17

ఈ రోజు

విద్యుత్ బిల్లుల చెల్లింపు

- **మండవల్లి:** మండలంలోని పెనుమాకలంక, నందిగామలంక పంచాయతీ కార్యాలయాల వద్ద ఉదయం తొమ్మిది గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఎస్.వి. సురేష్ తెలిపారు.
- **కైకలూరు :** మండలంలోని నర్సాయిపాలెం, వదర్లపాడు, లక్ష్మీనారాయణపురం గ్రామాల్లో ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ శ్రీనివాసరావు చెప్పారు.


వీఐపీ డైరీ

- **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభం : ఏడీఏ దివాకర్

నందివాడ : గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సకాలంలో పశువులకు వేయించి వాటి ఆరోగ్య పరిరక్షణకు పశుపోషకులు కృషి చేయాలని యలమర్రు ఏడీఏ దివాకర్ అన్నారు. శనివారం రుద్రపాక పశువైద్యశాలలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోతాయన్నారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :

వెంకటరమణ	: అర్జున్‌రెడ్డి
విజయలక్ష్మి	: జయజానికి నాయక
మాగంటి	: వివేకం
ముదినేపల్లి:	
పూర్ణిమా థియేటర్	: లై

‘ఉపాధి’ ఎక్కడ?

- కూలీల అవస్థలు
- పస్తులుంటున్నామని ఆవేదన
- పనులు పూర్తయ్యాయంటున్న అధికారులు
- ప్రభుత్వం ఆదుకోవాలని పేదల వినతి

మండవల్లి : ఏ గ్రామంలోనూ ఉపాధిహామీ పథకం (ఎన్‌ఆర్ జీఈఎస్) పనులు జరుగుతున్న దాఖలాలు లేవు.దీంతో రెక్కాడితేగాని డొక్కాడని కూలీలు ఆర్థిక సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిత్యం పస్తులుంటున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఉన్నదే 6,500 ఎకరాలు. మిగిలిన 12,500 ఎకరాలు చేపల చెరువులే. వరిసాగులో నష్టాలు వస్తుండడంతో పంట భూములు చేపల చెరువులుగా మారిపోతున్నాయి. కొద్దిరోజులు పోతే వరిసాగు ఉంటుందా అన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది. సుమారు 20 రోజుల క్రితం వరినాట్లు ప్రారంభించారు. ఇంకా కొన్నిచోట్ల



మండవల్లి మండలంలో ఉపాధి పనులు (ఫైల్)

వరినాట్లు వేస్తూనే ఉన్నారు.

ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు

ఏ విధమైన ఉపాధి పనులు లేవు. వ్యవసాయ పనులు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. దీంతో నానా అవస్థలు పడుతున్నాం. దాదాపుగా పస్తులుండాల్సి వస్తోంది. ప్రభుత్వం కూలీలకు పనులు కల్పించి ఆదుకోవాలని కోరుతున్నా. **–తానా బాబూరావు, మండవల్లి**

ఉపాధి పనులు లేవు

ఉపాధి పనులు ఇప్పటికే పూర్తయ్యాయని ఎన్‌ఆర్‌జీఈఎస్ అధికారులు చెబుతున్నారు. మండలంలో 12 వేలమంది కూలీలకు జాబ్‌కార్డులు ఉన్నాయి. అయితే చేయడానికి పనులు మాత్రం లేవు. పంట బోదెలు, డ్రైన్ల బాగుజేత పనులు పూర్తి కావడంతో ఇప్పుడు పనులు లేవని చెబుతున్నారు. ఈ విషయమై ఎంటీపీ రాజేష్‌ను వివరణకోరగా పనులు జరగడం లేదన్న మాట వాస్తవమేనన్నారు. అయితే ఒకటి రెండు చోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. పెరికెగూడెంలో రూ. 2లక్షల 10 వేలతో చెత్తనుంచి వర్మీకంపోస్టు తయారీ యూనిట్ పనులు జరుగుతున్నాయన్నారు. మండలంలోని ప్రత్తిపాడు, భైరవపట్నం గ్రామాల్లోని శ్మశానాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు.

‘మదర్’ గొప్ప మానవతామూర్తి

మాజీ ఎమ్మెల్యే జయమంగళ

కైకలూరు : మానవతామూర్తి మదర్ థెరిస్సా సమాజానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా టీడీపీ నాయకుడు వీరాబత్తిన సుధా ఆధ్వర్యంలో కోరుకొల్లు రోడ్ సెంటర్‌లోని మదర్ థెరిస్సా విగ్రహానికి శనివారం ఘన నివాళి అర్పించారు.జయమంగళ మాట్లాడుతూ రోగగ్రస్తులకు ఆమె చేసిన సేవలను ప్రపంచం మొత్తం ఇప్పటికీ కొనియాడుతుందన్నారు. ఆమె ఆశయ సాధనకోసం పనిచేయడమే ఆమెకు మనం అందించే నివాళి అన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం మదర్ థెరిస్సా అన్నారు. వైఎస్ ఎంపీపీ ఎంఏ.రహీం,ఎంపీటీసీ సభ్యులు రాధాకృష్ణ, సీతారామయ్య, శ్రీదేవి, వెంకటరమణ, టీడీపీ నేతలు త్రినాథరాజు, పోలవరపు లక్ష్మీరాణి, ఎండీ.జానీ, నారాయణదాసు, వడ్లమన్నాటి పాండు రంగారావు, పి.రామకృష్ణా పాల్గొన్నారు. అదే విధంగా కలిదిండి సెంటర్‌లో మదర్ థెరిస్సా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కైకలూరు భాష్యం స్కూల్ విద్యార్థులు థెరిస్సా జయంతి సందర్భంగా ఆటపాక అమ్మా,నాన్న వృద్ధాశ్రమం, వెలంపేట ఎయిం ఫర్ సేవా సంస్థల్లో విద్యార్థులకు, ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



కైకలూరులో మదర్ థెరిస్సా విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే జయమంగళ నివాళి

మదర్ సేవాలను మరువలేం..

మిషనరీస్ ఆఫ్ ఛారిటీ ద్వారా మదర్ థెరిస్సా చేసిన సేవలు మరువరానివని యువజన నాయకులు కె.వి.ఎస్.ఎం.నాయుడు అన్నారు. హైస్కూల్ ఎదుట థెరిస్సా విగ్రహానికి ఆయన ఘన నివాళి అర్పించారు. జనసేన, చిరంజీవి అభిమానులు కొల్లి వరప్రసాద్ (బాబి), నల్లగోపుల చలపతి, తులశీ పూర్ణచంద్రరావు, చెన్నంశెట్టి ఫణిప్రసాద్, చిన్న, నంద కిషోర్ పాల్గొన్నారు.

సబ్‌జైలులో ఆకస్మిక తనిఖీలు



ఖైదీలతో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ ఎం.సత్యకుమారి

కైకలూరు : స్థానిక సబ్‌జైలును కైకలూరు మేజిస్ట్రేట్ ఎం.సత్యకుమారి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఖైదీల గదులు, భోజన వసతిని శనివారం పరిశీలించారు. ఒక్కో ఖైదీ కేసు వివరాలను పరిశీలించారు. అనంతరం జైలు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఆమె మట్లాడుతూ ఆర్థిక పరిస్థితి తక్కువగా ఉన్న వ్యక్తులకు న్యాయశాఖ ఉచిత న్యాయవాదిని సమకూరుస్తుందన్నారు. క్షణికావేశంలో తప్పు చేసిన వ్యక్తులు జైలులో పరివర్తన చెంది బయటకు వెళ్లాలని చెప్పారు. పలు చట్టాలను వివరించారు. జైలర్ పిళ్ళా రమేష్, న్యాయవాదులు పాములు, లక్ష్మణరావు, పారా లీగల్ వాలంటరీ రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి

కలిదిండి (కైకలూరు) : ఉద్యోగులకు గుదిబండగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబరు 1న విజయవాడలో జరగనున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని యూటీఎఫ్ కృష్ణా జిల్లా కో–ఆర్డినేటర్ అబ్దుల్ రఫీఖ్ అన్నారు. కలిదిండి మండల యూటీఎఫ్ ఆధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.వెంకటేశ్వరరావు, నున్న ఆంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక యూటీఎఫ్ కార్యాలయం వద్ద మిలియన్ మార్చ్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. రఫీఖ్ మాట్లాడుతూ సామాజిక భద్రత లేని సీపీఎస్ రద్దు కోసం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాల వరకు మిలియన్ మార్చ్ జరుగుతుందన్నారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం



ఉపాధ్యక్షుడు శివరామకృష్ణ, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాగర్‌బాబు, మండల కోశాధికారి జి.భోగేశ్వరరావు, సురేష్, రామకృష్ణ, నాగరాజు, సుజ్యుడు, మధు, సుఫియన్, రేణుకాలరావు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రుణాలివ్వాలి

కైకలూరు : సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలను వెంటనే చెల్లించాలని ఏపీ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ డైరెక్టరు బొల్లా వెంకన్న శనివారం కోరారు. 23వ తేదీన జరిగిన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ పాలకవర్గ సమావేశంలో ఈ విషయాన్ని ప్రిన్సిపల్ కార్యదర్శి ఉదయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. 2016 –17 ఏడాదికిగానూ 50 శాతం సబ్సిడీ ఇప్పటికీ లబ్ధిదారులకు చెల్లించలేదన్నారు. గత ఏడాది సబ్సిడీ రుణాలను మే, జూన్ నెలల్లోనే ఆయా బ్యాంకులకు కార్పొరేషన్ నుంచి చెల్లింపులు జరిగాయన్నారు. బ్యాంకర్లు రాయితీ రుణాలను వెంటనే చెల్లించాలని కోరారు.

బోలో గణపతి మహరాజ్‌కీ జై



కైకలూరు మార్కెట్ సమీపంలో డీఎన్నార్ కుటుంబ సభ్యుల పూజలు



కైకలూరు అడవీనాయుడు సెంటర్‌లో మంత్రి కామినేని పూజలు

కైకలూరు : విఘ్నాలను తొలగించే వినాయక చవితి వేడుకలు కైకలూరు నియోజకవర్గంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. వరహాపట్నం శ్రీ లక్ష్మీనృసింహాస్వామి దేవాలయంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ దంపతులు గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. కైకలూరు బ్రహ్మంగారి గుడి వీధి, ఆటపాక గ్రామంలో గణపతి నవరాత్రుల విగ్రహాల వద్ద వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు పుప్పాల బాలాజీ, రామకృష్ణ, సాయి, శివకృష్ణ, పవన్‌కుమార్, సింగంశెట్టి రాంబాబు, వేల్పూరి రామకృష్ణ, నాగేంద్ర, సురేష్, నాగరాజు, నానీ పాల్గొన్నారు. కైకలూరు శ్రీ శ్యామలాంబ దేవాలయంలోని విఘ్నేశ్వరుని దేవాలయంలో వద్ద ప్రత్యేక పూజలు భక్తులు చేశారు. నోరి సుబ్రహ్మణ్యశాస్త్రి వినాయక వ్రతకల్ప ప్రవచనాన్ని అందించారు. అదే విధంగా కలిదిండి మండలంలో పలు గ్రామాల్లో విఘ్నేశ్వరుని పూజలు ఘనంగా జరిగాయి. పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

ఘనంగా వినాయకచవితి వేడుకలు

బంగారు కుందేలు బహూకరణ..

మంత్రికి ఓ అభిమాని బహూకరించిన 148 గ్రాముల బంగారపు కుందెలు, కేజీ వెండి వస్తువులను ఆయన స్వగ్రామమైన వరహాపట్నం శ్రీలక్ష్మీనృసింహ ఆలయంలోని వినాయక స్వామికి కామినేని దంపతులు సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం కైకలూరులో కూరగాయలు, పండ్ల వర్తక సంఘం 43 వార్షిక గణపతి ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. తర్వాత స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద అన్న సంజీవిని మందుల దుకాణాన్ని మంత్రి ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, జెడ్పీటీసీసభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు గుగ్గిలపు వెంకటరత్నం, పంజా రామారావు, ఆలయ మేనేజరు శింగనపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండవల్లి మండలంలో

మండవల్లి: పలు గ్రామాల్లో ఉత్సవాలు జరుపుకుంటుకున్నారు. మండవల్లి, లింగాల, కానుకొల్లు, పెరికెగూడెం, భైరవపట్నం, చావలిపాడు, లోకుమూడి గ్రామాల్లో ఉత్సవాలు జరుగుతున్నాయి. స్థానిక మల్లేశ్వరస్వామి ఆలయం, సెంటర్‌లో ఆదివినాయక ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. యూనియన్ అధ్యక్షుడు పడమటి గణేష్‌బాబు, అడపా జాన్‌బాబు, గుడివాడ వీరయ్య, షేక్ బాజి, ఓణం హరికృష్ణ, వర్రే రాంబాబు, వీరమల్లు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



మండవల్లి మల్లేశ్వరస్వామి ఆలయంలో వినాయకునికి పూజలు

అటెన్షన్ ప్లీజ్

ఇలాగైతే.. ఎలా నడిచేది..



పంట కాల్వల పరిరక్షణను గాలికొదిలేస్తున్నారు.రేవులు బావురమంటున్నాయి. కైకలూరు షిరిడి సాయిబాబా మందిరం వద్ద పోల్‌రాజ్ పంట కాల్వలో రేవు వద్ద అడ్డంగా కొంతమంది ఇనుప రేకులు, మేకులతో కూడిన కర్రలను ఉంచారు. శనివారం ఉదయం విఘ్నేశ్వరుని పూజ సామగ్రిని నిమజ్జనం చేయడానికి వచ్చిన అనేకమంది భక్తులకు గాయాలయ్యాయి. దీనికితోడు సమీపంలో గుడి నుంచి రోజువారి చెత్తను కాల్వలో వదులుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు అడ్డంకులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

కైకలూరు

స్పంధించాల్సిన అధికారి : డి.లక్ష్మీనారాయణ, పంచాయతీ ఈవో , కైకలూరు. 7396552200.

మొక్కుబడి విచారణలేల?

మండల సమావేశంలో నిలదీత

మండవల్లి : మొక్కుబడి విచారణతో ప్రయోజనం శూన్యమని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సత్యనారాయణ ఆరోపించారు. మండవల్లి ఉపాధిహామీ పథకం కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సాకా జసింత అధ్యక్షతన జరిగింది. పెరికెగూడెం ఎంపీటీసీ సభ్యుడు పెరుమాళ్ల కొండారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీలో రూ.52 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై రెండు నెలల క్రితం విచారణ జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. ఈ విషయంపై స్పందించిన వైస్ ఎంపీపీ యార్లగడ్డ సత్యనారాయణ మాట్లాడుతూ అధికారులు లంచాలు తీసుకుని విచారణ చేయకుండా దాటవేస్తున్నారని ఆరోపించారు. డీపీవో, డీఎల్పీవోతో సహా అందరూ లంచాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. విచారణ జరిగినా ఇప్పటివరకు ఎలాటి చర్యలు తీసుకోకపోవడంపై ఈవోపీఆర్డీ ఎస్.ఎస్.నగేష్‌ను నిలదీశారు. జాప్యానికి కారణమేమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై నగేష్ సమాధానం చెబుతూ తాను విచారణ నివేదిక ఉన్నతాధికారులకు పంపానన్నారు. వైఎస్ ఎంపీపీ మాట్లాడుతూ కార్యదర్శులు బాధ్యతారాహిత్యంగా ఉంటున్నారని తెలిపారు. పీఆర్ ఏఈ బండారు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సుమారు రూ. 4 కోట్ల విలువగల 80 పనులు మండలంలో ప్రారంభించవలసి ఉందని తెలిపారు. వెంటనే ఆయా గ్రామాల సర్పంచులు పనులు ప్రారంభించాలని కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ చావలిపాడు, అయ్యవారిరుద్రవరం గ్రామాల్లో రక్షిత తాగునీటి పథకం ఫిల్టర్‌బెడ్ల మరమ్మతులకు రూ. 1లక్షా50వేల చొప్పున మంజూరైనట్లు తెలిపారు. తహసీల్దార్ పి. మధుసూదనరావు, ఎంపీడీవో పి.పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



ఈవోపీఆర్టీ నగేష్‌ను ప్రశ్నిస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నందివాడ : ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాలకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, బ్యాంక్ సిబ్బంది, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం సబ్సిడీపై రుణాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన దరఖాస్తుదారులకు తప్పని సరిగా మండల కమిటీ ఆమోదం ఉండలన్నారు. అలాగే బ్యాంక్ అధికారులు సైతం విలింగ్ లెటర్ తప్పని సరిగా ఇవ్వాలని సూచించారు. కమిటీ సభ్యులు పిల్లా సాల్మన్, యలర్లగడ్డ రవి, మరియమ్మ, ఎరికిపాటి రత్నప్రసాద్, ఈవోపీఆర్డీ నాగిరెడ్డి, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

గుడివాడ టౌన్ : కేసులు సులువుగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాధాలత్ చక్కని మార్గమని 11వ అదనపు జిల్లా జడ్జి జి.వల్లభనాయుడు అన్నారు. శనివారం కోర్టు హాలులో వివిధ శాఖల అధికారులు, న్యాయవాదులు, న్యాయసలహా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీ మెగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో సివిల్, క్రిమినల్, బ్యాంక్, ఇన్సూరెన్స్ తదితర కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. దీనిని కక్షిదారులకు అర్థమయ్యేలా న్యాయవాదులు వివరించాలని, కేసులు పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి సి.హెచ్.మాధవరావు, జూనియర్ సివిల్ జడ్జి సి.హెచ్.శ్రీనివాసబాబు, ఏజీపీ రెడ్డి బంగారయ్య, సి.హెచ్.రాజశేఖర్, న్యాయవాదులు కమలామృతం, కె.పి.గీత, ఎం.డి.రఫీ, కుటుంబరావు, రవి, కళ్యాణి పాల్గొన్నారు.

అధికారులపై ఫైర్.....

లోక్ అధాదాలత్ సమీక్షా సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడాన్ని జిల్లా జడ్జి జి. వల్లభనాయుడు తప్పు పట్టారు. ప్రజల సమస్యలపై స్పందించాల్సిన అదికారులు న్యాయస్థానాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే ఇక సామాన్య ప్రజలకు ఏమి సేవలందిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ, పోలీస్, ఇన్సూరెన్స్, బ్యాంక్ అధికారులు హాజరుకాలేదు.


రైతులకు ప్రభుత్వం చేసింది శూన్యం : సీపీఎం

జనార్ధనపురం(నందివాడ) : చంద్రబాబు, నరేంద్రమోడీ మూడున్నరేళ్ల పాలనలో రైతులకు చేసింది ఏమి లేదని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జనార్ధనపురంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను మూడున్నరేళ్లుగా మోసం చేస్తున్నట్లు తెలిపారు.

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



● **సుదర్శనం :** రూ.300 దర్శనం టికెట్లు సెప్టెంబర్ 6వ తేదీ నుంచి నవంబర్ 11వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయి.

● **వసతి గదులు :** అక్టోబర్ 26వ తేదీ నుంచి నవంబర్ 24 వరకు గదులు అందుబాటులో ఉన్నాయి.

● **ఆర్జిత సేవలు :** ఈ టికెట్లు సెప్టెంబర్ నెల లో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావలెను.

● **ఆర్జిత బ్రహ్మోత్సవం :** రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200

● **అష్టదళ పాద పద్మారాధన :** ప్రతి మంగళ వారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250

● **సుప్రభాతం :** రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120

● **ఊంజల సేవ :** రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200

● **వసంతోత్సవం :** రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300

● **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200

● **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600

● **కల్యాణం :** రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000 తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.

● **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6గంటల రకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టు మెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	ఖాళీ లేవు
రూ.100 గదులు	ఖాళీ లేవు
రూ.500 గదులు	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	ఖాళీ లేవు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

రేపు బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారుల సమావేశం

మధురానగర్ (విజయవాడ సెంట్రల్) : బీఎస్‌ఎన్‌ఎల్ కృష్ణా జిల్లా టెలికాం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు విజయ వాడ చుట్టుగుంట బీఎస్‌ఎన్‌ఎల్ భవన్‌లోని సమావేశ మందిరంలో సంస్థ వినియోగదారుల సమావేశం జరుగుతుందని సబ్ డివిజనల్ ఇంజినీర్ కె.జి.కె.బెనర్జీ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. నగరంలోని బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారులు తమ బిల్లింగ్ తదితర సమ స్యలను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి, సత్వర పరిష్కారం పొందవచ్చని సూచించారు.

ఐసీఈయూ మహాసభల ఆహ్వాన సంఘ చైర్మన్‌గా నాగేశ్వరరావు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసీఈయూ) మచిలీపట్నం డివిజన్ 49వ మహాసభల ఆహ్వాన సంఘం ఎన్నికైంది. విజయవాడ బీసెంట్ రోడ్డులోని ఎల్ఐసీ కార్యాలయంలో శనివారం యూనియన్ సమా వేశం జరిగింది. సమావేశంలో ఆహ్వానసంఘం చైర్మన్‌గా ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, కన్వీన ర్‌గా గిరిధర్, కో కన్వీనర్లుగా తులసీరావు, కళాధర్‌ను ఎన్నుకున్నారు. చైర్మన్ బొడ్డు నాగేశ్వ రరావు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ 49వ మహాసభలు సెప్టెంబర్ 24న విజయవాడలో జరుగు తాయని పేర్కొన్నారు.

వీఐపీ డైరీ

● రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, బందరు పార్ల మెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొన కళ్ల నారాయణరావు గురువారం కాకినాడలో ఉంటారు.

● జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ విజయవాడ లో ఉంటారు.

● కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, జాయింట్ కలెక్టర్–2 డి.మార్కండేయులు ఉపరాష్ట్రపతి ఎం.వెంక య్యనాయుడు పర్యటనలో పాల్గొంటారు.

● జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎన్వి.వి.సత్య నారాయణ మచిలీపట్నంలో ఉంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



● తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రా లంకరణ సేవ చేస్తారు.

● తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గ మాల పూజ, ఉదయం 6 గంటలకు యాగ శాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.

● ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ నిర్వహిస్తారు.

● ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అనంతరం లక్ష కుంకుమా ర్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.

● ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.

● మధ్యాహ్నం 12 గంటలకు మహా నివే దన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.

● రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	:	176
చికెన్ విత్ స్కిన్‌లెస్	:	186

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

విజయవాడ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

32.4°/25.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్




మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

టీడీపీ నేతల మధ్య..

చైర్మన్ గిరి చిచ్చు!



- గొల్లపూడి మార్కెట్ చైర్మన్ పదవి కోసం నేతల పట్టు
- కళ్లె వర్సెస్ కొట్లు
- ముఖ్యమంత్రి దృష్టికి వివాదం

సాక్షి, విజయవాడ : గొల్లపూడిలోని విజయవాడ మార్కెట్ యార్డుకు కొత్త చైర్మన్ ఎంపిక అధికార టీడీపీ నేతల మధ్య యుద్ధానికి దారి తీస్తోంది. ఈ పదవిని తమ అనుచరులకు ఇప్పించేందుకు ఎమ్మెల్యేలు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌పై ఎమ్మెల్యే వల్లభనేని సీరియస్ అయినట్లు సమాచారం. చివరకు ఈ వివాదం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు వెళ్లింది.

కళ్లె వర్సెస్ కొట్లు

మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి కళ్లె నాగేశ్వరరావుకు ఇప్పించాలని ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, జలీల్‌ఖాన్, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ప్రయత్నిస్తున్నారు. వీరి సూచన మేరకు ఎమ్మెల్యే గద్దె రామోహ్మన్ కళ్లె నాగేశ్వరరావుకు అనుకూలంగా లేఖ ఇచ్చినట్లు సమాచారం. అయితే గొల్లపూడి మార్కెట్ పరిధిలోనే గన్నవరం, మైలవరం నియోజకవర్గాలు కూడా వస్తాయి. గత సారి మైలవరం నియోజకవర్గం గొల్లపూడికి చెందిన జాలిపర్తి గోపాలకృష్ణకు ఈ పదవి దక్కింది. దీంతో ఈసారి ఈ పదవిని తన అనుచరుడు, ప్రసాదంపాడుకు చెందిన కొమ్మా కోటేశ్వరరావు (కొట్లు)కు ఇప్పించాలని గన్నవరం ఎమ్మెల్యే వంశీమోహన్ భావించారు. దీంతో ఆయన ప్రయత్నాలు ప్రారంభించారు.

గద్దెపై ఆగ్రహం..

కళ్లె నాగేశ్వరరావుకు అనుకూలంగా గద్దె రామ్మోహన్ లేఖ ఇచ్చినట్లు తెలుసుకున్న వల్లభనేని వంశీమోహన్ ఆయనపై సీరియస్ అయినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నారు. రెండు రోజుల క్రితం వంశీ స్వయంగా గద్దె రామ్మోహన్ ఇంటికి వెళ్లి మార్కెట్ యార్డు చైర్మన్ పదవి గురించి ఆయనతో గట్టిగా మాట్లాడినట్లు సమాచారం. ఈ సందర్భంగా గద్దె అనూరాధ గన్నవరం మండలం ఉంగుటూరు నియోజకవర్గం నుంచి జెడ్పీటీసీగా గెలిపించామని, అటువంటప్పుడు గన్నవరం నియోజకవర్గానికి చెందిన వ్యక్తికి మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఇప్పించకుండా తెలుగుదేశం పార్టీలోకి కొత్తగా వచ్చిన వ్యక్తికి ఏ విధంగా పదవి ఇచ్చేందుకు సిఫార్సు చేస్తారని ప్రశ్నించారు. గన్నవరం నియోజకవర్గానికి రామవరప్పాడు, ప్రసాదంపాడు ఆయువు పట్టు అయినందున ఈసారి కొమ్మా కోటేశ్వరరావుకే చైర్మన్ పదవి ఇప్పించాలంటూ పట్టుబట్టారు. ఇదే సమయంలో దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ పదవికి కళ్లె నాగేశ్వరరావు పోటీపడిన విషయం వారి మధ్య చర్చకు వచ్చింది. ఇదిలా ఉండగా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మరొకసారి జాలిపర్తి గోపాలకృష్ణకే ఈ పదవి ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో ఈ వివాదాన్ని సీఎం చంద్రబాబు నాయుడు వద్దకు టీడీపీ నేతలు తీసుకువెళ్లారు.

రైతులకు స్థానం లేదా?

మార్కెట్ యార్డులో సాలీనా రూ.3 కోట్ల వరకు వ్యాపార లావాదేవీలు ఉంటాయి. మార్కెట్ యార్డులో జరిగే క్రయవిక్రయాలతో పాటు మిలర్లు, ధాన్యం, బియ్యం కొనుగోళ్లలో క్రయవిక్రయాలపై సెస్ రూపంలో ఆదాయం వస్తోంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన సెస్‌ను చూసీచూడనట్లు వదిలివేయడంతో చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులకు మంచి ఆదాయమే వస్తుంది. ఆదాయం రావడంతో పాటు హోదా ఉండే ఈ పదవిపై ప్రజాప్రతినిధుల అనుచరులు కన్నేశారు. వాస్తవంగా మార్కెట్ యార్డు చైర్మన్ పదవి రైతులకు ఇవ్వాల్సిఉంది. అయితే ఫైనాన్స్ వ్యాపారం చేసే కళ్లె నాగేశ్వరరావు, బిల్డర్ కొమ్మా కోటేశ్వరరావు పోటీపడటం, వారికి నేతలు సిఫార్సు చేయడం గమనార్హం.

శౌర్యప్రతాపాలకు ప్రతీక 'పృథ్వీరాజ్'

అలరించిన పద్య నాటకం



పృథ్వీరాజ్‌రాసో నాటకంలోని ఓ సన్నివేశం

విజయవాడ కల్చరల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, శ్రీరామన్ ఫౌండేషన్, శ్రీసాయిబాబా నాట్యమండలి సంయుక్తంగా దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో శనివారం ప్రదర్శించిన చారిత్రక పద్య నాటకం పృథ్వీరాజ్‌రాసో భారతీయ రాజు శౌర్యప్రతాపాలను చాటింది. కథాకాలం 1165 ప్రాంతమైనా వాస్తవాలను విస్మరించకుండా నాటక రచయిత, దర్శకుడు డాక్టర్ పీవీఎన్ కృష్ణ పద్య నాటక వైభవాన్ని చాటారు. పృథ్వీరాజ్ చక్రవర్తి రాజ్యంపై విదేశీయులు, స్వదేశీయులు ఎన్నిసార్లు దండయాత్ర చేసినా వీరవిహారం చేసిన యోధుడు. రాణి సంయుక్తను ఆమె అనుమతితో స్వయం వరంలో వివాహం చేసుకుంటాడు. అదే సమయంలో మహ్మద్ ఘోరీని యుద్ధంలో జయించి బందీని చేస్తాడు. శత్రువును సంహరించమని మంత్రులు చెప్పినా అతన్ని క్షమించి వదిలివేస్తాడు. బుద్ధిమారని ఘోరీ, రాజా జయచంద్రుని మచ్చిక చేసుకొని పృథ్వీరాజ్‌ను ఢిల్లో జరిగిన యుద్ధంలో ఓడిస్తాడు. పృథ్వీరాజ్‌ను ఘోరీ బంధించి కనుగుడ్లు పీకించేస్తాడు. మాయోపాయంతో పృథ్వీరాజ్ చేతులమీదుగా ఘోరిని సంహరింపజేస్తాడు మంత్రి చాంద్ వరదాయి. చివరకు యుద్ధ భూమిలో శత్రువు చేతిలో మరణించకుండా చాంద్ వరదాయి, పృథ్వీరాజ్ పొడుచుకొని చనిపోతారు. పృథ్వీరాజ్‌గా ఎల్‌ఎస్‌ఆర్‌కే ప్రసాద్, చాంద్ వరదాయిగా పీవీఎన్ కృష్ణ, ఘోరీగా నటరాజ్, జయచంద్రుడుగా జగదీష్, రాణిసంయుక్తగా సురభి ప్రభావతి నటించారు.

ప్రెస్‌క్లబ్ కోశాధికారి హఠాన్మరణం



నివాళులర్పిస్తున్న బీజేయూ ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు

గాంధీనగర్ : ప్రెస్‌క్లబ్ కోశాధికారి, సీనియర్ జర్నలిస్ట్ షేక్ షఫీవుల్లా శనివారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు పెజ్జోనిపేటలోని నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. షఫీవుల్లా ఆంధ్రప్రభలో సుదీర్ఘకాలం పనిచేశారు. ప్రస్తుతం కాకతీయ దినపత్రిక బ్యూరోగా వ్యవహరిస్తున్నారు. బీజేయూ ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు, కృష్ణా అర్బన్ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు,, యూనియన్ సీనియర్ నాయకులు ఎన్వీ చలపతిరావు, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వసంత్ పాల్గొన్నారు.

వ్యభిచారం ముఠా గుట్టు రట్టు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : లాడ్జిలు కేంద్రంగా చేసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. పాత బస్టాండ్ సమీపంలోని ఒక ల్యాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌పేట పోలీసులకు సమాచారం అందింది. దీంతో సీఐ పవన్‌కుమార్‌రెడ్డి శనివారం లాడ్జిపై దాడి చేశారు. దాడిలో లింగం సతీష్‌కుమార్, అతనితో ఉన్న మహిళను అదుపులోకి తీసుకుని విచారించారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు రామవరప్పాడుకు చెందిన ఈడే నాంచారయ్యతో పాటు ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలింది. ఇద్దరు మహిళలను వ్యభిచార కూపం నుంచి రక్షించి సంరక్షణ కేంద్రానికి పంపించారు.

విద్యార్థులను రోడ్లపై నిలబెట్టడం దారుణం

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము

రామవరప్పాడు : ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు పౌరసన్మానం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను రోడ్లపై గంటల పాటు నిలబెట్టడం దారుణమని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తే అక్రమ కేసులు పెడుతున్న ప్రభుత్వం అదే విద్యార్థులను ఏ విధంగా ఉదయం 7 నుంచి గన్నవరం నుంచి సచివాలయం వరకూ రోడ్లపై మానవహారంగా నిలబెట్టిందని ప్రశ్నించారు. ఈ విషయంపై ప్రభుత్వంపై కేంద్ర మానవవనరుల శాఖకు, మానవ హక్కుల కమిషన్‌కు, బాలల హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

జ్వరాలతో ప్రాణాలు పోతున్నా పట్టదా?

వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెహబూబ్‌షేక్

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : జిల్లాలో డెంగీ, విషజ్వరాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా, నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోందని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెహబూబ్‌షేక్ ధ్వజమెత్తారు. ఆయన శనివారం 'సాక్షి'తో మాట్లాడుతూ నెల రోజుల కిందట తోట్లవల్లూరు మండలంలోని బొద్దపాడులో 200 మందికి జ్వరాలు సోకి ఇద్దరు మృతి చెందగా, తాజాగా అదే మండలంలోని పాములలంకలో 800 మంది జ్వరాల బారిన పడ్డారని తెలిపారు. వారిలో ఇద్దరు మృతి చెందారన్నారు. జిల్లాలో డెంగీ లేదని చెబుతున్న అధికారులు పాములలంకకు చెందిన ఆరుగురికి డెంగీ నిర్ధారణ అవడంతో ఉలికిపాటుకు గురైనట్లు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నియోజకవర్గంలోని జి కొండూరులో పదేళ్ల బాలిక మృతి చెందగా, నగరంలో మరో ఇద్దరు మృత్యువాత పడినట్లు చెప్పారు. మరోవైపు జక్కంపూడి వైఎస్సార్ కాలనీ, వాంబే కాలనీల్లో మలేరియా జ్వరాలు విజృంభిస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ విషయంలో ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా జ్వరాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

ఇంప్లాంట్స్‌తో శాశ్వత పళ్లు అమరిక సులభం

శ్రీధర్ డెంటల్ హాస్పిటల్‌లో 3డీ ఇమేజ్ సీబీసీటీ స్కాన్



3డీ ఇమేజ్ సీబీసీటీ స్కాన్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ శ్రీధర్‌రెడ్డి

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : ఇంప్లాంట్స్ విధానంలో శాశ్వత పళ్లను కచ్చితత్వంతో అమర్చడంలో అత్యాధునిక 3డీ ఇమేజ్ సీబీసీటీ స్కాన్ విజయవాడలోని శ్రీధర్ ఇంటర్నేషనల్ దంత వైద్యశాలలో అందుబాటులోకి వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారిగా అందుబాటులోకి తీసుకు వచ్చిన ఈ స్కానింగ్ యంత్రాన్ని ఫిన్‌ల్యాండ్‌కు చెందిన ప్లాన్‌మెక కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జోకో నైకాన్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యాధునికమైన ఈ స్కానింగ్ పరికరంతో 3డీ ఇమేజ్ ద్వారా దవడ ఎముక, పళ్లను స్కాన్ చేయవచ్చునన్నారు. అలాగే ఫేస్ ఫొటో అనుసంధానం , మోడల్‌స్కాన్‌తోపాటు, ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ద్వారా ఇంప్లాంట్స్ అమర్చడానికి సర్జికల్ గైడ్‌గా ఉపయోగపడుతుందన్నారు. దీంతో డెంటల్ ఇంప్లాంట్స్‌ను కొన్ని నిమిషాల్లోనే స్వల్ప చికిత్సతో అమర్చవచ్చునని జోకో నైకాన్ చెప్పారు. దీనిని ఉపయోగించడం వలన వందశాతం ఫలితాలు ఉంటాయన్నారు. అంతర్జాతీయంగా 140 దేశాల్లో తమ కంపెనీ దంత వైద్య పరికరాలను సరఫరా చేస్తూ మంచి ఆదరణ పొందుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ ఎ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మామూలు ఎక్స్‌రేతో 2డీ ఇమేజ్ మాత్రమే వస్తాయని, ఎముక కచ్చితమైన కొలతలు, వెడల్పు వంటివి తెలియవన్నారు. 3డీ ఇమేజ్ టెక్నాలజీ ద్వారా డెంటల్ ఇంప్లాంట్స్ సక్సెస్‌రేట్ వందశాతం ఉంటుందన్నారు. మొబైల్ వాహనం ద్వారా రెండు నెలల్లో 30 వేల మందికి ఉచిత దంత పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాన్‌మెక ప్రతినిధులు డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ ఇళ్ల రవి పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతికి అపూర్వ స్వాగతం

గన్నవరం రూరల్/హనుమాన్ జంక్షన్ రూరల్/కృష్ణలంక : గన్నవరం ఎయిర్‌పోర్టునుంచి ప్రకాశం బ్యారేజీ వరకు శనివారం దారిపొడుగునా భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడుకు అపూర్వ స్వాగతం లభించింది. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై తొలిసారిగా రాష్ట్రానికి విచ్చేసిన ఆయనకు ప్రభుత్వం ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు చేసింది. గవర్నర్ ఈసీఎల్ నరసింహన్, సీఎం చంద్రబాబు నాయుడులతో పాటు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వెంకయ్యనాయుడు ప్రజలకు అభివాదం చేస్తూ విమానాశ్రయంలో నుంచి వెలుపలకు వచ్చారు.



గన్నవరం విమానాశ్రయం నుంచి భారీ ర్యాలీగా వస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, వాహనంపై సీఎం చంద్రబాబునాయుడు, గవర్నర్ నరసింహన్

పాఠశాల విద్యార్థుల స్వాగతం

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఉద్యోగులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. జాతీయ జెండాలను పట్టుకుని ఆయనకు సెల్యూట్ చేశారు. గన్నవరం వీఎస్ సెయింట్ జాన్స్ విద్యార్థులు బ్యాండ్ మేళంతో, డప్పు వాయిద్యాలతో అలరించారు. కొమ్ము కోయ నృత్యాలు, డప్పుల మోతలు, బేతాళ వేషాలు, తప్పెట గుళ్ల, కోలాటం, మత్స్యకారుల సంప్రదాయ నృత్యాలు, గిరిజన నాట్యాలతో ఎయిర్‌పోర్టు ఆవరణ పండుగ వాతావరణంతో అలరారింది. ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డుకు ఇరువైపులా నిలుచున్న వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపరాష్ట్రపతికి చేతులు ఊపుతూ, జాతీయ జెండాలు ఊపుతూ స్వాగతం పలికారు. తొలుత ఎయిర్‌పోర్టులో ఆయనకు ఇరు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, సీఎం చంద్రబాబునాయుడు, శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్, కేంద్ర మంత్రులు అశోక్‌గజపతి రాజు, సుజనా చౌదరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, నక్కా ఆనంద్‌బాబు, డీజీపీ నండూరి సాంబశివరావు, కలెక్టర్ లక్ష్మీకాంతం, సీపీ గౌతం సవాంగ్, ఎంపీలు సీఎం రమేష్, కేశినేని నాని, గల్లా జయదేవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు, జెడ్పీచైర్మన్ గద్దె అనురాధ, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, వల్లభనేని వంశీమోహన్, ఆర్డీవో రంగయ్య స్వాగతం పలికారు.

ఆదర్శ రాజకీయనేత ఆలపాటి

శతజయంతి ఉత్సవ సభలో ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు నివాళి

తెనాలి : ఏ పదవిని చేపట్టినా దక్షతతో నిర్వహించి, తనకొచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొంటూ అతి తక్కువకాలంలో ఏ రాజకీయ నాయకుడు చేయనంత అభివృద్ధిని చేసినందునే ఆలపాటి వెంకట్రామయ్య నేటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయారని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. తెనాలిలో శనివారం సాయంత్రం మాజీమంత్రి ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి వేడుకల్లో భాగంగా స్థానిక చావాస్ గ్రాండ్ కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సభకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలపాటి వెంకట్రామయ్య విగ్రహాన్ని, ఆయనపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో రాష్ట్ర గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ఆలపాటి సేవలను కొనియాడారు. ఆహ్వానకమిటీ తరపున మాజీ ఎమ్మెల్యే, వెంకట్రామయ్య మనుమరాలు డాక్టర్ గోగినేని ఉమ స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్, ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, మాజీ ఎంపీలు యడ్లపాటి వెంకట్రావు, యలమంచిలి శివాజీ, డాక్టర్ డీఎల్ఎన్ ప్రసాద్, ఆలపాటి తులసి, పొన్నూరు ఎమ్మెల్యే డి.నరేంద్ర కుమార్, శాసనమండలి ప్రతిపక్ష నేత డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, తెనాలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్, మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



ఆలపాటి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నమస్కరిస్తున్న వెంకయ్యనాయుడు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



అలరించిన జాలరి నృత్యం

రామవరప్పాడు : ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడుకు రూరల్ మండలంలో ఘన స్వాగతం లభించింది. గూడవల్లి నుంచి రామవరప్పాడు వరకూ జాతీయ రహదారికి ఇరువైపులా పలు కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు మానవహారంగా ఏర్పడి స్వాగతం పలికారు. రామవరప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నిడమానూరు జెడ్పీ పాఠశాల, విజ్ఞాన్ విహార్, వివేకానంద కాన్సెప్ట్ స్కూల్, స్లెట్, రవీంద్రభారతి వంటి పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఒకపక్క, ఎస్సార్కే ఇంజనీరింగ్ కళాశాల, ఎస్ఆర్ఆర్, పలు కార్పొరేట్ కళాశాలల విద్యార్థులు మరో పక్క రహదారికి ఇరు వైపులా నిలబడి జాతీయ జెండాలు పట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. జాతీయ రహదారి సమీపంలో ఉన్న పలు కంపెనీల కార్మికులు, షోరూమ్‌ల సిబ్బంది కూడా స్వాగతం పలికారు. గన్నవరం నుంచి ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గవర్నర్ నరసింహన్‌తో బయలుదేరిన వెంకయ్యనాయుడు ప్రజలకు, విద్యార్థులకు అభివాదం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. రామవరప్పాడు రింగ్ సమీపంలో వెంకయ్య నాయుడుకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన బేతాళ నృత్యాలు, కోలాటం, విచిత్ర వేషధారణ, డప్పు వాయిద్యాలు, రుషుల వేషాలతో ఆకట్టుకున్నారు.



ఆకట్టుకున్న బేతాళ నృత్యం

భారీగా జన సమీకరణ

కృష్ణలంక(విజయవాడ) : భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడుకు స్వాగతం పలికే నిమిత్తం భారీగా జనాన్ని సమీకరించారు. గన్నవరం నుంచి విజయవాడ వరకు ఉన్న మార్గమధ్యంలో ఉన్న పలు విద్యాసంస్థల విద్యార్థులను రహదారికిరువైపులా నిలబెట్టారు. వీరికితోడు ప్రభుత్వ యంత్రాంగం డ్వాక్రా మహిళలను, రేషన్ షాపుల డీలర్ల ద్వారా వందలాది మంది వినియోగదారులను సమీకరించారు. ఉదయం 7 గంటల నుంచి వారిని రోడ్లపైకి తీసుకువచ్చి నిలబెట్టారు. గంటల కొద్దీ వారిని రోడ్లపై నిలబెట్టడంతో వారు కాలకృత్యాలు తీర్చుకునేందుకు నానాయాతన పడ్డారు. ఉపాధి హామీ అధికారులు కూలీలను, డీఆర్‌డీఏ, వెలుగు సిబ్బంది డ్వాక్రా మహిళలను తరలించారు. వీరందరిని ఆయా గ్రామాల నుంచి ప్రయివేటు విద్యాసంస్థల బస్సుల్లో చేర్చారు. అల్పాహారం, మంచినీరు సరిగా అందక నానా అగచాట్లు పడ్డారు. .

రేషన్ డీలర్లకు ఆదేశాలు

పౌర సరఫరాల శాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తమ శాఖ అధికారులను చౌకధరల దుకాణాల డీలర్ల ద్వారా కార్డుదారులను తరలించాలని ఆదేశించినట్లు సమాచారం. దాంతో పౌర సరఫరాల శాఖ అధికారులు జిల్లాలో ఒక్కో రేషన్ షాపు నుంచి కనీసం 10 మంది కార్డుదారులను తరలించాలని డీలర్లను ఆదేశించారు. విజయవాడ నగరంలోని సుమారు 500 మంది చౌకధరల దుకాణం డీలర్లు ఒక్కో డీలరు కనీసం 10 మందిని తరలించాలని ఆదేశించారు. అధికారుల ఆదేశం మేరకు డీలర్లు కూడా పెద్దసంఖ్యలో రేషన్ కార్డుదారులను తరలించారు.

వామ్మో... ట్రాఫిక్ జామ్

ట్రాఫిక్ మళ్లింపులో పోలీసుల విఫలం


విజయవాడ : వీఐపీల పర్యటనలు ఉన్నాయంటే ప్రజలు ట్రాఫిక్ కష్టాలతో చుక్కలు చూస్తున్నారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు శనివారం పర్యటనలో పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారు. దాంతో ప్రజలు, వాహనచోదకులు నానా అగచాట్లు పడ్డారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తగిన చర్యలు సరిగా చేపట్టకపోవడంతో జాతీయ రహదారులపై వెళ్లే వాహనాలు, నగరంలో ప్రజలు అష్టకష్టాలు పడ్డారు.జాతీయ రహదారులపై వెళ్లే భారీ వాహనాలను నిలిపి వేశారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రకాశం బ్యారేజి వద్దకు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వెళ్లేందుకు దాదాపు రెండు గంటలు పట్టింది. ఉదయం 9.30 గంటలకు ప్రత్యేక విమానంలో దిగిన వెంకయ్యనాయుడు ప్రకాశం బ్యారేజ్‌ని 11.30గంటలకు దాటారు. అంతకుముందు గంటనుంచి పోలీసులు జాతీయ రహదారులపై భారీ వాహనాలను, నగరంలో అన్ని రకాల వాహనాలను నిలిపి వేశారు. మూడుగంటల పాటు నగరంలో పలు ప్రాంతాలలో ఎక్కడి వాహనాలు అక్కడే జామ్ అయిపోయాయి. అటు ముందుకు వెళ్లలేక, ఇటు వెనక్కి వెళ్లలేక నానా అగచాట్లు పడ్డారు. ప్రధానంగా బందరు రోడ్డులోకి రాకపోకలు పూర్తిగా బంద్ చేశారు. రామవరప్పాడు రింగ్‌నుంచి బెంజిసర్కిల్ వరకు జాతీయ రహదారిని దాటేందుకు నగరంలో ప్రధానంగా ఏలూరు రోడ్డు, బందర్ రోడ్డు, ఐదోనంబర్ రోడ్డులో నుంచి వాహన చోదకులు నానా ఇబ్బందులు పడ్డారు. విజయవాడ పట్టణం నుంచి ఆటోనగర్, పటమట, బందరు, ఏలూరు ప్రాంతాలకు వెళ్లేందుకు, అటువైపునుంచి నగరంలోకి రావడానికి ప్రత్యామ్నాయ మార్గం లేక వాహన చోదకులు అష్టకష్టాలు పడ్డారు. ప్రకాశం బ్యారేజీ, వారధిపై రాకపోకలు సాగించే వాహనాలను కూడా నిలిపివేశారు. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలను నందిగామ వద్దే నిలిపి వేశారు. గుంటూరు నుంచి వచ్చే వాహనాలను కూడా నిలిపి వేశారు. గంటల కొద్దీ రోడ్లపై ట్రాఫిక్ జామ్ అవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఫలితంగా ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాలకు వెళ్లే వాహన చోదకులు గంటల కొద్దీ రోడ్లపై ప్రయాసలు పడ్డారు.



వినాయక శోభ.. జనులకు భక్తి తోవ!



నూజివీడులో పసుపుకొమ్ములతో తయారు చేసిన వినాయకుడు



గుడ్లవల్లేరులో తలపై శివయ్యతో ఉండ్రాలయ్య



విజయవాడలో నల్లమట్టితో గణనాథుడు



విజయవాడలో పసుపు అద్దుకొని ప్రకాశిస్తున్న ఏకదంతుడు

వీధులన్నీ గణేషుడి ఉత్సవ శోభతో అలరారుతున్నాయి. జనులంతా భక్తితన్మయత్వంతో మునిగితేలుతున్నారు. గణపతి నవరాత్రి మహోత్సవాలు జిల్లాలో అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. వివిధ ప్రాంతాల్లో లంబోదరుడి విగ్రహాలు వినూత్నంగా రూపుదిద్దుకొని ప్రత్యేకతను చాటుకున్నాయి. విశేషపూజలందుకున్నాయి.



పెనుగంచిప్రోలులో తలపాగా చుట్టిన లంబోదరుడు



తిరువూరు ఇందిరా కాలనీలో పూజలందుకుంటున్న మట్టి గణేషుడు



నందిగామ రైతుపేటలో ఆకట్టుకుంటున్న 15 అడుగుల వినాయక విగ్రహం

నారాయణరెడ్డి సాహిత్యం అజరామరం

విజయవాడ కల్చరల్ : మహాకవి సి.నారాయణరెడ్డి సాహిత్యం అజరామరమని డెప్యూటీ స్పీకర్, కృష్ణా జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రచురించిన సినారె సాహిత్య వివేచన వ్యాస సంకలనం పుస్తకాన్ని రచయితల సంఘం నిర్వహణలో మొగల్రాజపురంలోని ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడలో శనివారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండలి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో నారాయణరెడ్డి సృష్టించిన సాహిత్యం శాశ్వతంగా మిగిలిపోతుందన్నారు. స్వయంకృషితో ఎదుగుతూ వందలాదిమందికి రచయితలకు స్ఫూర్తి నిలిచారని చెప్పారు. ప్రాంతీయ భేదాలు లేని కవి నారాయణరెడ్డి అని అభివర్ణించారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం రచయితల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని పేర్కొన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆచార్య ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ సినారె సాహిత్య జీవితమంతా సంఘం చుట్టూ పెనవేసుకుందని వివరించారు. నారాయణ రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలని, నిత్య చైతన్య కవితావ్రతుడని కొనియాడారు. ఆయన రాసిన విశ్వంభర కావ్యం తెలుగు వారికి అందిన మరో జ్ఞానపీఠమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ మాట్లాడుతూ సినారె బాణి ఎవరూ అనుకరించలేనిదని పేర్కొన్నారు. సభకు



సినారె వ్యాస సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న బుద్ధ ప్రసాద్, వేదికపై డాక్టర్ విజయభాస్కర్, ఆచార్య ఎస్వీ సత్యనారాయణ తదితరులు

అధ్యక్షత వహించిన కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తి కొండసుబ్బారావు మాట్లాడుతూ రచయితల సంఘానికి సినారెకు విడదీయరాని మిత్రత్వం ఉందని పేర్కొన్నారు. చినుకు మాస పత్రిక సంపాదకుడు నండూరి రాజగోపాల్ సినారె సాహిత్య వివేచన గ్రంథాన్ని పరిచయం చేశారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచంద్, రచయితల సంఘం సభ్యులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నావల్లభరావు, గోళ్ల నారాయణరావు, టి.శోభనాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.లక్ష విలువైన వెండి వస్తువుల బహూకరణ

రాపర్ల (పామర్రు) : రాపర్ల గ్రామంలోని వీరాంజనేయస్వామి ఆలయానికి శనివారం దాతలు సుమారు రూ.లక్ష విలువగల వెండి వస్తువులను బహూకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్థానికులు శర్‌పేటి సత్య నారాయణ, లక్ష్మి దంపతులు ఆలయానికి సీతా రామ లక్ష్మణ వెండి విగ్రహాలు, వెండి విఘ్నేశ్వరస్వామి, వెండి దీపారాధన కుందులు, కలశం బెంబు, ధూపం వెలిగించే గిన్నెలు, వెండి ప్లేటు, పంచపాత్ర, ఉద్ధరిణిని ఆలయానికి అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాకర్ల నాగభూషణం, కాకర్ల వెంకటేశ్వరరావు, కాకర్ల ప్రభాకరరావు, తుంగల అంజి, కాకర్ల సుభాష్ చంద్రబోస్, గ్రామ సర్పంచ్ పోతన కమలకుమారి, స్థానికులు పోతన భోగేశ్వరరావు పాల్గొన్నారు.



ఆలయానికి బహూకరించిన వెండి వస్తువులు

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్‌కు చైర్మన్ నియమించాలి

– ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం డిమాండ్

విజయవాడ కల్చరల్ : ఎంతోకాలంగా ఖాళీగా ఉన్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 13 జిల్లాల్లోని వేలాది మంది రచయితలు, రచయిత్రులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రచురించుకున్న గ్రంథాలు ప్రభుత్వ పరంగా కొనుగోళ్లు ఆగిపోయాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవి భర్తీ చేసి పుస్తకాల కొనుగోళ్లు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం ప్రభుత్వం రచయితలకు అండగా నిలబడతామని హామీ ఇచ్చిందని, అయితే ఆ విషయంమరిచిందని విమర్శించారు. గ్రంథాలయ పన్ను కింద కోట్లాది రూపాయలను వసూలు చేస్తూ, అవి గ్రంథాలయ సంస్థలకు విడుదల చేయకపోవటం వల్ల ఆ సంస్థలు దాతల మీద ఆధారపడి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌ను నియమించి, స్థానిక సంస్థల ద్వారా వసూలు చేసిన మొత్తాన్ని గ్రంథాలయాల అభివృద్ధికి వినియోగించాలని కోరారు.

స్వాతంత్య్ర సమరయోధుడు హార్దికర్‌కు ఘనంగా నివాళి

విజయవాడ సెంట్రల్ : యువతకు శారీరక శిక్షణ ఇవ్వడంతో పాటు దేశంలో మత సామరస్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ సేవాదళ్‌ను స్థాపించడం జరిగిందని ఏపీ సేవాదళ్ చీఫ్ భవానీనాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు, కాంగ్రెస్ నేత డాక్టర్ నారాయణ్ సుబ్బారావు హార్దికర్ 42వ వర్ధంతిని ఏపీసీసీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు హార్దికర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మద్దతుతో హార్దికర్ 1923లో కాకినాడలో సేవాదళ్‌ను స్థాపించారని తెలిపారు. శాసనోల్లంఘన ఉద్యమంలో సేవాదళ్ ప్రముఖపాత్ర పోషించిందన్నారు. 1934 తరువాత సేవాదళ్ కాంగ్రెస్ స్వచ్ఛంద సంస్థగా అవతరించిందని వివరించారు. స్వయం సేవకులకు శిక్షణ ఇవ్వడంతో పాటు మతసామరస్యాన్ని ప్రోత్సహించడంలో కృషి చేసిందని పేర్కొన్నారు. ఏపీసీసీ నాయకులు మీసాల రాజేశ్వరరావు, నరహరిశెట్టి నరసింహారావు, వి.గురునాథం, డి.హుస్సేన్, పి.చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.



హార్దికర్‌కు నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తాము తయారుచేసిన విగ్రహాల వద్ద కాటూరి రవిచంద్ర, వెంకటేశ్వరరావు


ఎందరో మహానుభావులు

భగత్‌సింగ్, చత్రపతి శివాజీ, ఝాన్సీరాణి, టిప్పు సుల్తాన్ నుంచి రాజా వడయార్, పింగళి వెంకయ్య వరకు, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్, వల్లభభాయ్ పటేల్ వరకూ, మోక్షగుండం విశ్వేశ్వరయ్య నుంచి సుబ్రహ్మణ్య భారతి, ఎంజీఆర్, ఎన్టీఆర్ వరకూ మొత్తం 34 మంది భారత ప్రముఖుల విగ్రహాలను ఒకచోట చూసే అవకాశం నిజంగా అద్భుతం కదూ! స్థానిక సూర్య శిల్పశాల యువ శిల్పకారుడు కాటూరి రవిచంద్ర కారణంగా ఇది సాధ్యమైంది. స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజి రోడ్డులోని వీరి శిల్పశాల పక్కనే కొలువుదీర్చిన ఈ విగ్రహాలను స్థానికులు చూసి ఆశ్చర్యపోతున్నారు. బెంగళూరు రాజరాజేశ్వరినగర్‌లోని జేపీ పార్కులో ప్రతిష్టించేందుకు సిద్ధంచేసిన విగ్రహాలివి. అక్కడి ఎమ్మెల్యే మునిరత్నం నిర్ణయించి, సూర్య శిల్పశాలకు ఆర్డరిచ్చి తయారుచేయించారు. ఈ ఫైబర్ విగ్రహాలను శనివారం బెంగళూరు తరలించారు. దీనికిముందు ఆయా విగ్రహాలను ఇలా ప్రదర్శించారు. ఈ అవకాశం తెలుగు రాష్ట్రానికి చెందిన తమకు లభించటం ఆనందంగా ఉందని రవిచంద్ర, శిల్పశాల వ్యవస్థాపకుడు కాటూరి వెంకటేశ్వరరావు చెప్పారు.

– తెనాలి

Trend

సమయాన్ని స్పిన్ చేద్దాం



సమయం ఎవరికైనా విలువైనదే. కొన్ని సందర్భాల్లో దాన్ని ఎలా కొనసాగించాలి. ఖాళీ సమయాల్లో ఏం చేయాలి?.. అని ఆలోచించినప్పుడు ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ప్రస్తుతం నగరంలో పిల్లల దగ్గర నుంచి యువతరం, మహిళలు ఇలా చాలామంది స్పిన్నర్స్‌తో గడుపుతూ ఆ లోటును భర్తీ చేసుకుంటున్నారు. ఒకవైపు ఆటవిడుపు గానూ, మరోవైపు సరదాగానూ ఉండే ఈ పరికరం ఖరీదు కూడా తక్కువే కావడంతో ఇప్పుడు అందరికీ ఇదో ట్రెండ్. రూ.30 నుంచి రూ.1,000 వరకూ ఇవి అందుబాటులో ఉన్నాయి.

– గుంటూరు వెస్ట్



స్పిన్నర్స్ అంటే..

ఇంతకీ స్పినర్స్ అంటే బొటన వేలి మధ్య వేలు (మిడిల్ ఫింగర్) మధ్యన పెట్టుకుని గిర్రున తిప్పితే చాలా సమయం వరకూ అది ఆగకుండా తిరుగుతుంది. చిన్న బేరింగ్ సహాయంతో ఇది తిరుగుతుంది. ఆడే వారికే కాదు చూసే వారికీ సరదాగా అనిపించడం దీని ప్రత్యేకత. ప్రయాణ సమయాల్లో, తీరిక వేళల్లో వీటిని ఎక్కువ ఉపయోగిస్తున్నారు.

అందుబాటులో

అనేక రకాలు

స్పిన్నర్స్‌లో వివిధ రకాలు ఉన్నాయి. మూడు చక్రాలు, నాలుగు చక్రాల స్పిన్నర్స్ మార్కెట్‌లో లభిస్తున్నాయి. ప్లాస్టిక్ దగ్గర నుంచి ఇత్తడి, స్టీలు, బ్రాంజ్ ఇలా అనేక రకాల మెటీరియల్స్‌లో లభిస్తున్నాయి. రాత్రివేళ లైట్లు వెలిగేవి కూడా ఉన్నాయి. పిల్లల కోసం స్పైడర్ మ్యాన్, బొమ్మల రూపాల్లోనూ అందుబాటులోకి తెస్తున్నారు. రకరకాల ఆకారాల్లో లభించడంతో అందరు కొంటున్నారని వ్యాపారులు చెబుతున్నారు.

ఉపయోగాలు

స్పినర్స్‌తో కొన్ని ఉపయోగాలు ఉన్నాయంటున్నారు. దీంతో కొంతసేపు ఆడుకుంటే మానసిక ఒత్తిడి తగ్గిపోతుందంటున్నారు. సిగిరెట్ తాగేవారు కూడా చేతివేళ్లల్లో సిగిరెట్ బదులు స్పిన్నర్స్ పెట్టుకుని తిప్పుతుంటే కొంత సమయాన్ని తేలిగ్గా దాటేయొచ్చు. దీంతో కొంత ఏకాగ్రత, చేతివేళ్లకు కొంత వ్యాయామం కూడా లభిస్తుంది. అదే పనిగా సెల్ ఫోన్ వాడేవారు దీనిని ఉపయోగిస్తే బాగుంటుందని, ఫోన్ వాడకం కొంతవరకు తగ్గించవచ్చని చెబుతున్నారు. వీటితో నష్టం కూడా లేకపోలేదు. ఎక్కువగా స్పిన్ చేయడం వల్ల ముఖానికి తగిలి గాయాలైన సంఘటనలు కూడా ఉన్నాయి.



బన్నీ చేతిలో స్పిన్నర్

డీజే-దువ్వాడ జగన్నాథమ్ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో బన్నీ చేతిలో ఈ స్పిన్నర్ కనిపించింది. అదే కాదు చాలా వేడుకల్లో ఆయన స్పిన్నర్‌తో ఆడుకుంటూ కనిపించారు. అప్పుడప్పుడు షూటింగ్ సమయాల్లోనూ ఆయన దీనిని వినియోగిస్తున్నారు. మహేశ్‌బాబు కుమారుడు గౌతమ్ కూడా స్పిన్నర్‌తో ఆడుకుంటున్న దృశ్యాలు యూట్యూబ్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. దీంతో ఈ వస్తువుపై యూత్ ఎక్కువ ఆసక్తి పెంచుకుంటోంది.



సమయం ఇట్టే గడిచిపోతుంది

స్పిన్నర్‌తో కాలక్షేపం చేయడం వల్ల పెద్దగా బోర్ అనిపించడం లేదు. యువత అధికంగా వీటిని కొంటున్నారు. పిల్లలకు కూడా ఇది మంచి ఆటవస్తువు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆనందం పొందుతారు. ఇతర దేశాలకు చెందిన స్పిన్నర్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

– శ్రీనివాసరెడ్డి, గుంటూరు

జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన భారీ గణనాథుడి విగ్రహాన్ని చూసేందుకు తరలివచ్చిన భక్తులు





గణనాథం.. నమామ్యహం

ఢూండీ గణేష్ సేవాసమితి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గాంధీనగర్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో మట్టితో నిర్మించిన 72 అడుగుల గణనాథుడికి శుక్రవారం పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకే వేదమంత్రాల మధ్య పండితులు వాస్తుపూజ జరిపారు. నవగ్రహాలను ఆవాహన చేస్తూ అగ్నిప్రతిష్ట చేశారు. ఉదయం భక్తుల సంఖ్య తక్కువగానే కనిపించినా.. సాయంత్రం భక్తుల రద్దీ పెరిగింది. శుక్రవారం నాటి కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు, మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శనివారం పూజా కార్యక్రమాలు ఉదయం 8 గంటలకే ప్రారంభమయ్యాయి. రుషి పంచమి సందర్భంగా పరాశరం పట్టాభిరామాచార్యులు పర్యవేక్షణలో మహాశని దోష నివారణ యజ్ఞం నిర్వహించారు. ఉభయదాతలకు తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్రం జరిగిన పూజా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీకాంతం పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గద్దం రవి, వ్యవస్థాపకుడు పారేపల్లి రాకేష్‌తోపాటు సమితి సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కాగా, సత్యనారాయణపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో వినాయక చవితి పూజలు జరిగాయి.

– విజయవాడ కల్చరల్



ప్రేమను వదులుకోలేక..

రహీంకు విజయవాడ ఆటోనగర్‌లో వల్కనైజింగ్ షాపు ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొద్దినెలల క్రితం పావురాల పెంపకం ఆపేశాడు. వాటి పోషణ బరువై మిన్నకుండిపోయాడు. కానీ, పావురాల జ్ఞాపకాలు మరవలేక నిత్యం కలత చెందేవాడు. వారం గడవక ముందే మళ్లీ వాటిని తెచ్చి పెంచడం ప్రారంభించాడు. ఎప్పటికీ అవే తన జీవితం అంటున్నాడు.

అ..దృష్టం.. అంటే మనం చూడలేనిదని అర్థం. లక్ అనేది ఎదురుగా కనిపించదు గానీ, అది ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. కానూరులోని సనత్‌నగర్‌కు చెందిన రహీం అదృష్టాన్ని మాత్రం మొదట్లో అంతా అరిష్టమన్నారు. పావురాల పెంపకం మంచిదికాదని చెప్పారు. కానీ, ఇప్పుడు ఆయన పావురాల స్పెషలిస్టు. ఒకటి కాదు.. రెండు కాదు.. 100కుపైగా 50జాతుల పావురాలు అదృష్టాన్ని తెచ్చి ఆయన ఒళ్లో వాల్చాయి.

- శాంతి కపోతాలు ఆయన ప్రియనేస్తాలు..
- 50 జాతుల పావురాలు వందకు పైగా పెంపకం
- కన్నబిడ్డల్లా సాకుతున్న పెనమలూరుకు చెందిన రహీం

ప్రేమ పావురం

పెనమలూరు : సాధారణంగా మనిషి చప్పుడు వినపడగానే పావురాలు రివ్వున ఎగిరిపోతాయి. కానూరు సనత్‌నగర్ పెద్ద మసీదు రోడ్డులో ఉంటున్న షేక్ అబ్దుల్ రహీం (35) వస్తే మాత్రం ఒళ్లో వచ్చి వాలతాయి. ఇల్లు చిన్నదే అయినా ఆయన కుటుంబం మాత్రం పెద్దదే. భార్య షాహీనా, పిల్లలు అమానుల్లా, షాఫియా, షాజియాతో పాటు వందకుపైగా పావురాలు ఉంటున్నాయి. ఇంటిపైన పావురాలకు ప్రత్యేకంగా షెడ్డువేసి వాటికి గూడు ఏర్పాటుచేశారు. రహీం తన ఐదో ఏట నుంచే పావురాలను చూసి వాటిపై ప్రేమ పెంచుకున్నాడు. తాత అమానుల్లా అతనిని ప్రోత్సహించాడు. ఆ తరువాత తండ్రి అబ్దుల్‌సలాం కూడా రహీంకు సహకరించడంతో 30 ఏళ్లుగా వాటిని పెంచుతున్నాడు. ఆ తరువాత విజయవాడలోని శేషసాయి కల్యాణమండపంలో 2004లో జరిగిన ఎగ్జిబిషన్ ఆయన జీవితాన్నే మార్చేసింది. లబ్బీపేటకు చెందిన అక్రమ్ దేశవిదేశాలకు చెందిన పావురాల ఎగ్జిబిషన్ పెట్టగా, వాటిని చూసేందుకు వెళ్లాడు. పావురాలపై రహీం ఆసక్తిని గమనించిన అక్రమ్ విలువైన రెండు పక్షి రకాలను ఆయనకు బహుమతిగా ఇచ్చారు. ఇక అప్పటి నుంచి పావురాలను పెంచాలన్న ఆసక్తి రహీంలో మరింత పెరిగింది. ప్రస్తుతం వాట్సప్, ఫేస్‌బుక్ ద్వారా రకరకాల పావురాలను బుక్ చేసుకుని తెచ్చి పెంచుతున్నారు.

అందరి సహకారంతో..

అందరి సహకారంతో పావురాలు పెంచుతున్నాను. స్థానికంగా ఉన్న వైద్యులు కూడా మందులు ఉచితంగా ఇస్తున్నారు. నాకు ఓపిక ఉన్నంత కాలం పావురాలు పెంచుతూనే ఉంటా. ఇప్పుడిప్పుడే శుభ కార్యాలకు పావురాలను తీసుకువెళ్తున్నాను. ఆర్థిక ఇబ్బంది కొంత తగ్గింది. – రహీం









పావురాలకు కేరాఫ్..

రహీం వద్ద 50 రకాలు పావురాలు ఉన్నాయి. వాటిలో హనాపొటర్, రివర్సింగ్, నార్విచ్, మ్యాక్ పొటర్లు ఉన్నాయి. అలాగే, షీల్డుపొటర్, పెన్సిల్ పొటర్, లిల్లీ పొటర్, అమెరికన్ ఫాల్టీల్, ఇండియన్ ఫాల్టీల్, షీల్డ్ ఫాల్టీల్, ఫ్రిల్‌వ్యాక్, జాకోవిల్, జర్మన్‌నన్.. ఇలా ప్రపంచ దేశాలకు చెందిన అనేక రకాల పావురాలను ఆయన పెంచుతున్నాడు. నెమలిలా పురివిప్పడం, గొంతు కింద బెలూన్ రావడం, జుట్టు ఉంగరాల్లా ఉండటం, చిలకముక్కు పావురాలు, కోడిరూపంలో ఉండే పావురాలు ఇలా అనేక రకాలు రహీం వద్ద ఉన్నాయి.



కొత్త తరహా వ్యాపారం..

పావురాల పెంపకం ఆర్థిక భారం కావడంతో రహీం కొత్తతరహా వ్యాపారానికి శ్రీకారం చుట్టాడు. తాను పెంచుకుంటున్న పావురాళ్లను శుభకార్యాలకు తీసుకెళ్లి వాటితో ప్రదర్శన ఇప్పిస్తున్నాడు. స్టేజిపై ఉంచి వాటి అందాలను చూపిస్తున్నాడు. ఇలా వచ్చిన సొమ్ముతో ఆర్థికంగా వెసులుబాటు కలగడంతో పాటు పావురాళ్లకు మేత, వ్యాధులు రాకుండా మందులు ఏర్పాటు చేస్తున్నాడు. రహీం వద్ద ఉన్న పావురాళ్ల జత రూ.15వేలు పలుకుతున్నా.. వాటిని విక్రయించే ప్రసక్తే లేదని చెబుతున్నాడు.





DRIVING SCHOOL

■ మీ సొంత కారు మీద మీ కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో 10 రోజులలో పూర్తి ఫండమెంటల్స్‌తో పూర్తి డ్రైవింగ్ నేర్పబడును. B.R. పండిట్ R.R. డ్రైవింగ్ స్కూల్, సంప్ర. ✆ 94412 46637 [B-443]

■ న్యూవేవ్ డ్రైవింగ్ స్కూల్‌లో అందరికీ అందుబాటు ఫీజులో లేడీస్‌కి 2&4 వీలర్ డ్రైవింగ్ లేడీస్‌తో నేర్పబడును. PWDగ్రౌండ్ & జింఖానా గ్రౌండ్స్ ✆ 96760 12204, 88854 35666 [B-1687]



■ **Kids Special Education :** మీ పిల్లలకు చదవటం, వ్రాయటం, లెక్కలు గుర్తుపెట్టు కోవడం, వారికి ఏకాగ్రతను నేర్పబడును. డోర్నకల్ రోడ్, VJA-2 ✆ 95333 36419 [B-884479]

■ "ONE SITTING" COMPLETE B.Tech, DIPLOMA, Ph.D., L.L.B., D/B Pharma, Any DEGREE, P.G., 10th, INTER in 6MONTHS. ✆ : 9014122266 [B-581145]

COMPUTERS



■ అతి తక్కువ ఫీజులతో APOS & NIOS ద్వారా డైరెక్ట్ 10th ఒకే సం॥లో ఇంటర్, డిగ్రీ, శ్రీ కృష్ణ దేవరాయ, రాయలసీమ, గీతమ్, ఆలీఘర్, ముస్లీం యూనివర్శిటీల ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, MCA, B.Li.Sc, M.Li.Sc., ఆథరైజ్డ్ స్టడీ & ఎగ్జామినేషన్ సెంటర్, VJR డిగ్రీ కాలేజ్, NTR సర్కిల్, విజయవాడ. 92480 10203, 98498 48988 [G-597369]

■ **Inter/Degree one sitting** Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 81848 04474, 95738 86603. [P-73]

COACHING

■ **KR's Academy : Inter, Maths,** Phy, Che (I.P.E. & OBT) Mogalraj puram & 6th - 10th, Tuitions in Currency Nagar ✆ 98485 58159, 81431 96636 [B-1278]

ONE SITTING

■ **Inter Failed Students Study 3 Yrs** Degree in Hotel Management Practical Oriented Course. Lakhs of Jobs for Spot Admissions. ✆ 88855 47887. [B-599075]

HOME TUTIONS

■ ప్రత్యూష హోమ్ ట్యూషన్స్: LKG to PG B.Tech, EAMCET, NEET, JEE, IIT, CA, CPT, GRE E&H కంప్యూటర్స్ ఆల్ హోమ్ ట్యూటర్స్‌కు ✆ 0866-6535749, 92900 05677 [B-599192]

■ **Navabharath Maths Home** Tuitions IX, X (State & CBSE) +1, +2 (CBSE) Jr & Sr. Inter, Eamcet, JEE, IIT, B.Tech, CA-CPT ✆ 9866814416. [B-599189]



PACKERS & MOVERS

■ సాయితేజ ప్యాకర్స్ & మూవర్స్ మీరు ఇల్లు మారాలంటే సాయితేజ ప్యాకర్స్ & మూవర్స్ ప్యాకింగ్ /లోడింగ్/అన్ లోడింగ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఏ ప్రాంతానికైనా సరే ✆ 8977113376. [B-884230]



■ బెంజిసర్కిల్‌కు 15 కి.మీ. లోపు ఈడ్పుగల్లు గ్రామంలో HUDA LAYOUT కు ఆనుకుని అపార్టుమెంట్ కట్టుకొనుటకు అనువైన 38 సెంట్లు స్థలం అమ్మకమునకు కలదు. ✆ 99088 22442 [B-1815]

■ VJA క్రొత్త, పాత ఆటోనగర్లలో & చుట్టుప్రక్క ప్రాతాలలో ప్లాట్లు, గోడౌన్‌లు అద్దెకు కావా లన్నా, ఇవ్వాలన్నా, అమ్మాలన్నా, కొనాలన్నా, లోన్ కావా లన్నా షణ్ముఖ కన్సెల్టెన్సీ ✆ 99123 24207 [B-599184]

■ కంచికచర్ల, జి.కొండూరు, NH-9కి, ORRకి దగ్గరగా తారురోడ్డు ఫేసింగ్, నివాసాల మధ్య తక్కువ ధర, చ॥గ॥ 3,500/-& 4,500లకే ప్లాట్లు కలవు. నో బ్రోకర్స్. ✆ 78932 07732. [B-24]

■ గుంటూరుసిటీ,గోరంట్లలోని,అంజలి, కల్పతరువు, లాం,చలపతిభాష్యంస్కూల్,సొసైటి,అగతవరప్పాడు,రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్,ప్రైవేట్‌వెంచర్స్ &జనచైతన్యప్లాట్లుఅ/కొంసంప్ర॥ 9492770739 [G-618133]

■ గుంటూరు,కాకాని, నంబూరు, కొప్పురావూరు, గోరంట్ల,నల్లపాడు వెంగళాయిపాలెం, తెనాలి, Hydలో అన్ని వెంచర్లలోని ప్లాట్స్, పొలాలు, స్పాట్‌రిజిస్ట్రేషన్‌తోకొనబడును.A1రియల్ఎస్టేట్, Regd188/05. 88858 85544, 98487 33955 [G-597455]

■ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం దగ్గరలో కె.యన్.రోడ్ పక్కన 2600 చ॥గ స్థలం అమ్మకమునకు కలదు సంప్ర॥ 99085 27427, 79895 46672. [P- 856154]

FLAT FOR SALE

■ శ్రీనివాసానగర్ బ్యాంక్ కాలనీ, వీర కాకాని వీధిలో 2 B/R తూర్పు ఫేసింగ్ గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర: ✆ 8008800899, 70327 25262. [B-884481]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతి దగ్గరలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంకు లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర : ✆ 95051 83218 [B-472]

■ గృహప్రవేశానికి సిద్దంగా ఉన్న 2 B/R ఫ్లాట్స్ ప్రసాదంపాడు సెయింట్ ఆన్స్ స్కూల్ ప్రక్క రోడ్డులో అన్ని సౌకర్యాలతో సంప్ర : ✆ 96185 77277, 98669 09455 [B-468]

■ K.T. రోడ్, చనుమోలు వెంకటరావు ఫ్లై ఓవర్ డౌన్ (సర్వీస్ రోడ్ U Turn) శివదుర్గా ఎన్‌క్లేవ్ నందు 2 B/R, 3 B/R ఫ్లాట్స్ అమ్మకం. ✆ 93953 01959 [B-469]

■ మైలవరం చలువాది మల్లిఖార్జునరావు కళ్యాణ మండపం ప్రక్కన (నూజివీడు రోడ్‌లో) GRL వెం చర్స్ నందు మరియు SVS కాలనీలో SVS రెసిడెన్సీలో 2B/R Flats అమ్మకం. ✆ 93953 01959 [B-470]

■ 2 BHK ఫ్లాట్, మెట్రో ప్రక్కన అపార్ట్‌మెంట్ నందు తూర్పు ఫేసింగ్, 4వ ఫ్లోర్, 66 చ॥గ॥లు అమ్మకమునకు కలదు. ✆ 89777 05353, 98854 09926 [B-439]

■ 35 లక్షలకే 2B/R ఫ్లాట్, సింగ్‌నగర్, తోటవారి వీధిలో సూర్యపావని ఎన్‌క్లేవ్ నందు 1190 Sft కప్‌బోర్డ్స్, విట్రిఫైడ్ టైల్స్, కారు పార్కింగ్, Pop సీలింగ్‌తో గృహప్రవే॥ కలవు. ✆ 98482 63430. [B-599055]

■ **MACHILIPATNAM 2 BHK, 3 BHK** Ready to Move in Flats at Affordable Prices Near Koneru Centre, Kojjilipet. ✆ 95534 75716. [B-609386]

■ **SFT 3,300/లకే VJA బందర్‌రోడ్డు** దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్ హౌస్, జిమ్, హోం థియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధం గా కలవు. ✆ 73372 43565, 94401 20033 [B-1105]

■ **SFT 2,800/లకే ఇంటర్నేషనల్** Airport (VJA) IT Park వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్దంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

■ VJA, సింగ్‌నగర్, ఫ్లైవర్ ప్రక్కన పెట్రోలు బంకు వెనుక వైపు 2 & 3 B/R ఫ్లాట్స్ POP సీలిం గ్, ఉడ్‌వర్క్, లిఫ్ట్, జనరేటర్, లోను సౌకర్యంతో అమ్మకం ✆ 77027 03975, 90143 53734 [B-456]

■ గుంటూరు-విజయవాడ హైవేలో కాజ దగ్గర పృధ్వి డెవలపర్స్‌వారి అమృత టవర్స్ నందు సెమి /ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ కొన్ని స్పెషల్ ఆఫర్ రేట్‌తో అమ్మకమునకు కలవు. ✆9959243663 [G-309]

■ తాడి గడప: STBL గేటెడ్ కమ్యూనిటిలో గ్రూప్ హౌస్ నందు 2BHK& 3BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర: 9849377033 [C-617215]

■ VIJ : నిడమానూరు మెయిన్ రోడ్డు అతి దగ్గర లో 2B/R ఫ్లాట్ అమ్మకానికి గలదు. స్కూటర్ పార్కింగ్ మాత్రమే. బ్యాంకు లోన్ సౌకర్యం గలదు. రేటు: 26 **Laks** సంప్ర: 9701483087 [C-617237]

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్లు భూమి పూజ ఆఫర్ క్రింద కేవలం రూ.14,00,000/- మాత్ర మే. Cell : 81010 10168, 81010 10169 [G-48]

■ **Prasadampadu 2BHK Deluxe** Flats at Ballemvari Veedhi and 3BHK Deluxe Flats N Pent House at SER Centre Ready for Occupation. Contact : 8121195005, 9848051466 [HA-23]

HOUSE FOR SALE

■ గన్నవరం **Govt. Hospital** ఎదురుగా ఉన్న అన్నం వారి బొమ్మరిల్లు W/F G+3 Building అమ్మకమునకు కలదు. Contact ✆ 99857 92369 నో బ్రోకర్స్ [B-884413]

■ 35 లక్షలకే బందరు రోడ్డుకు 1/2 కి.మీ. పరిధిలో ఈడుపుగల్లు దగ్గర వణుకూరులో ఆంజనేయస్వామి గుడి దగ్గర 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకం. ✆ 79939 72093 [B-1744]

■ కానూరు మహదేవపురం కాలనీ దగ్గర్లో 140 Sq Yds W/F స్థలంలో న్యూ జి+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ ✆ 9491001333. [B-609429]

■ కొండపల్లి RCM కాలనీలో డూప్లెక్స్ హౌస్ 3 బెడ్‌రూమ్స్ హోమ్ థియేటర్‌తో అమ్మకానికి గలదు. రేటు 40 లక్షలు. సంప్ర: 7569963706, 9014536633 [C-860764]

LAND FOR SALE

■ కర్నూలు జిల్లా, ఓర్వకల్లు (మం.) శకునాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆనుకుని వున్న 7 ఎకరాల 4 సెంట్ల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి), సోలార్‌పవర్ ప్లాంట్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో 7 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి) అమ్మబడును. 77991 70419. [L-598116]

PLOT FOR SALE

■ రాయనపాడు, శాంతినగర్‌లో శ్రీ రవి కల్పతరు వెంచర్ నందు P.No's 14,15, 315 గల 200 గ॥ ప్లాట్లు-3 అమ్మకా నికి కలవు. సంప్ర: ✆ 94409 59599. [B-599084]

■ పోరంకి, సాలిపేటలో జనచైతన్య సాయి అనురాగ్-1 వెంచర్ నందు ప్లాట్ నెం. 105, 106 గల 418 గ॥ ప్లాట్లు-2 LP No. తో గలవి అమ్మకం. ✆ 9440959599 [B-599085]

■ గన్నవరం నూజివీడు రోడ్డు, బాహుబలేంద్రుని గూడెం, ఎయిర్‌పోర్ట్‌కి 6కి.మీ. దూరంలో P.S. Rao హౌసింగ్, DTCP లే-అవుట్‌లో 175 చ.గ. ప్లాటు అమ్మబడును. గ॥ 8000. రామకృష్ణ. ✆ 98482 23743. [B-599104]

■ విజయవాడ, రామవరప్పాడు రింగ్‌రోడ్‌కి 8 $^{1}/_{2}$ కిలోమీటర్ల దూరంలో సెంటు 1,95,000/- 2, 3, 5 సెంట్లు బిట్లు కలవు. ✆ 78933 89194 [B-599186]

■ సత్యనారాయణపురం ఆచార్యవీధి నందు 148 చ॥గ॥ (23x58) కొలతలు గల E/F గల స్థలము అమ్మకము. ✆ 94401 57379, 98496 73951 [B-441]

■ హనుమాన్‌జంక్షన్, విజయవాడ రోడ్డులో 60, 100 చ॥గ॥ల స్థలము అమ్మబడును. సెల్ ✆ 74166 61444 [B-876687]

■ ఇబ్రహీంపట్నం రింగ్ నుండి **HYD** హైవే ఫేస్ కేతనకొండ ఇళ్ళ మధ్యలో Ready to Construction 187 చ॥గ॥ (39x48) తూర్పు ఫేస్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: ✆ 94403 47806. [B-609463]

■ నందిగామ, రైతుపేట, సాయినగర్‌లో ఇళ్ళకు మధ్యన N/F కార్నర్‌గా గల 5 సెంట్లు (240 చ॥గ॥లు) స్థలము అమ్మకం, సెంటు 4 లక్షల 50 వేలు ✆ 96762 20009 [B-1750]

■ గొల్లపూడి, 183 చ॥గ॥ 20 లక్షలు, 190 చ॥గ॥ 28 లక్షలు, 209 చ॥గ॥ 31 లక్షలు, 200 చ॥గ॥ 45 లక్షలు. సంప్ర: ✆ 8367001111. [B-599208]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 95057 22843 [B-420]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■ CRDA లే అవుట్ ప్లాట్లు NH-9కు ఆనుకొని 20 నెలల వాయిదాల పద్ధతి & మార్కెటింగ్ చేయుటకు విజయవాడ, జగ్గయ్యపేట ప్రాంతాల వారికి అవకాశం. ✆ 9618282731. [B-599191]

■ విజయవాడ, పూర్ణానందంపేట, బాప్టిస్ట్ పాలెం, కత్తి రామయ్య వీధిలో 44 గజాల స్థలం అమ్మకమునకు కలదు. (రీజనబుల్ రేటు) ✆ 98495 78475, 7075832376. [B-599063]

■ నమ్మలేని నిజం. రిజిస్ట్రేషన్ ఫ్రీ. రాజధానికి దగ్గరలో తక్కువ ధరకు ప్లాట్స్ చ॥గ॥ 3999/- లకే CRDA ప్లాట్లు 50% బ్యాంక్ లోన్*నాన్ లేఅ వుట్ ప్లాట్స్ 4,3.5,3,2.5లక్షలకే.✆ 9533131178 [B-502]

■ VIJ : బందరు రోడ్డు వణుకూరు జనచైతన్య ఉడా లే-అవుట్ తూర్పు పేసింగ్ ప్లాటు గ॥ 6500/-& ఆకునూరు-లోటస్ ,అంజనాద్రిలలో ప్లాట్లు అమ్మబడును.సంప్ర: 9248845678, 7799638888 [C-860765]

■ గన్నవరం, సాయిదుర్గ బృందావనం L.P 16/2011 130చ॥గ॥, E-2, W-2, N / W-1 మరియు 200 చ॥గ॥ West అమ్మకము. వెంచర్ ఎంట్రాన్స్ లోనివి ప్రక్కన కన్‌స్ట్రక్షన్ జరుగుచున్నవి. 9030115905 [G-617257]

■ విజయవాడ, విజయటాకీసు ఎదురు రోడ్డు, కాలేబు వారి వీధిలో # 29-5-1/1 నందు 80 చ॥గ॥ల కమర్షియల్ / ఇంటి స్థలము అమ్మకం. సంప్ర✆ 98499 92707 [B-474]

■ విజయవాడ దేవినగర్ **DRWA No-24,** 84 Sqyds N/S Road, అన్నిడెవలప్‌మెంట్స్ తో PLOT అమ్మకమునకు కలదు సంప్ర: 9493244931 [H-595592]

HOUSE (OR) SITE WANTED

■ గుడివాడనందు 150 చ॥గ॥ల నుండి 200 చ॥గ॥లలో ఉన్న ఇండివిడ్యూవల్ హౌస్ కొనడానికి కావలెను మరియు పెదపారుపూడిలో 5 లేక 6 సెంట్లలో నిర్మించిన ఇల్లు లేదా స్థలము కావలెను. సంప్ర : ✆ 76740 45459 B-884133]

TO-LET

■ విజయవాడ, ప్రసాదంపాడు, యాదవుల బజారులో శ్రీ సాయి రెసిడెన్సీ ఫ్లాట్ నెం. SF-1 నందు 2 B/R ఫ్లాట్ కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. సంప్ర: ✆ 99590 77678, 9491357781. [B-609471]

■ బృందావన్ కాలనీలో అపార్ట్‌మెంట్ నందు 2500Sqft గల 3BHK ఫ్లాట్ లిఫ్ట్, పార్కింగ్ సౌకర్యాలతో అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 90529 97777 [B-452]

■ Erikepadu, Beside SRK Eng College 3 Bed room, 1st floor Individual House employees only.Con: 8330900294 [C-860773]

TO-LET COMMERCIAL

■ 2,500 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ కబోర్డ్స్ సౌకర్యంతో ఆఫీసులకు/హాస్పిటల్స్‌కు అద్దెకుకలదు. అడ్రస్: మొగల్‌రాజపురం, జమ్మిచెట్టు సెంటర్ లోని బోయపాటి మాధవరావు వీధి ✆ 98487 97111 [B-176]

■ **Autonagar : 100 Feet** రోడ్డు & పంట కాలువ రోడ్డు Junctionకు దగ్గరగా, ముందు వెనుక రోడ్డు కల్గిన G+2 బిల్డింగ్ నందు 4,500 SFT Lease / Rent ✆ 98494 41646 [B-1722]

■ ఎనికేపాడు, B.V. రావు కల్యాణమండపం ప్రక్కన, NHకు 2వ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 850 Sft. కమర్షియల్ స్పేస్ ఆఫీసులకు, గోడౌన్‌లకు అద్దెకు ✆ 99661 64112 [B-599074]

■ భారతీనగర్ దగ్గర శ్రీనగర్ కాలనీలో 2500Sqft స్థలంలో G+3 ఆఫీసులకు, హాస్టల్స్‌కు, కాలేజీలకు, అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 90529 97777 [B-453]

SHOP FOR RENT

■ బందరు రోడ్డు, పటమట నందు ఫుల్ రన్నింగ్ కండీషన్‌లో ఉన్న బట్టల షాపు (1000 Sft) స్టాక్ & ఫర్నిచర్‌తో కలిపి అమ్మకానికి కలదు. సంప్ర: ✆ 9912813810, 9966269424. [B-599199]

ARCHITECH/ENGINEERS

■ ఆన్‌లైన్ బిల్డింగ్ ప్లాను & అప్రూవల్స్ కార్పొరేషన్/CRDAపరిధిలో ఆన్‌లైన్‌అప్రూవల్ చేయించబడును. వాస్తు చూడబడును. Ln.N. సుధాకర్, Govt. ఆథరైజ్డ్ టెక్నికల్ పర్సన్ ✆ 93973 41745 [B-447]

■ అన్ని రకముల అపార్ట్‌మెంట్స్, ఇళ్ళు, ఆఫీసులు, షోరూమ్‌లకు మోడ్రన్ ఇంటీరియల్ డిజైనింగ్, ఎలివేషన్ డిజైనింగ్, ప్లాన్లు వర్కులు చేయబడును, రవికుమార్ డిజైన్ ఇంజినీర్. ✆ 7680958922. [B-599155]

ENGINEERS & ARCHITECH

■ **AP CRDA & VMCలో** ఇండివిడ్యువల్, గ్రూప్ హౌస్, అపార్ట్‌మెంట్స్ & అన్ని రకాల ప్లాన్స్ ఆన్‌లైన్‌లో అప్రూవల్ చేయుట కొరకు. రామాను శ్రీనివాసరావు, APCRDA & VMC లైసెన్స్‌డ్ సివిల్ ఇంజినీర్. ✆ 8125112244. [B-884301]

BUILDING & CONSTRUCTIONS

■ మీ ఆలోచనా విధానమునకు అనుగుణంగా బిల్డింగ్ కాంట్రాక్ట్ వర్క్స్ చేయబడును. Sft 1300/- ప్లాన్స్ & ఎస్టిమేషన్స్ వేయబడును. శ్రీ హర్ష ప్లానర్స్. VJA. ✆ 9346 225 863. [B-884175]

■ కాంట్రాక్ట్ పద్దతిలో ఇల్లు & ఇతర అన్ని రకముల భవన నిర్మాణములు అత్యంత క్వాలిటీ మెటీరియల్‌తో అత్యంత ఆధునికముగా GF 1500/-, 1st F : 1300/-, 2nd F : 1400/- లకే చేయబడును. ✆ 89789 74468 [B-448]

WATER PROOF

■ ది విజయవాడ వాటర్ ప్రూఫింగ్: నీరుకారు ఇబ్బందులు, గోడపై పగుళ్ళు, గోడకి చెమ్మ, కబోర్డ్స్, వాల్ క్రాక్స్, శ్లాబ్, సెల్లార్, బాత్‌రూమ్ లీకేజీలకు సంప్ర॥ ✆ 9059777882, 9505334499. [B-599083]



■ **Job Works : We undertake Job works.** Excel Data Entry, DTP, Project Works, College Records, Bulk Scanning, Prints (B/W or Colour), Tel, Eng Typing ✆ 88014 28707 [B-481]

మిగతా 13వ పేజీలో



BUSINESS OFFER



■ శ్రీ వాసవి కుటీర పరిశ్రమ: తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోతి బొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008 [B-1682]

■ నచ్చిన బ్రాండ్ నిత్యావసర వస్తువులు 5-30% డిస్కౌంట్ రికమెండ్ ద్వారా అధిక ఆదాయం స్టాకిస్టులు కావలెను. ✆ 85000 93298 [B-1747]

■ గణేష్ నాగకుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయుమిషన్‌లు కలవు. ముడి సరుకు మేమేఇస్తాం,తయారు అయినవి మేమే కొంటాం. నల్లచెరువు, 7వలైను, గుంటూరు. ✆95056 88898 [G-597340]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

GOLD FINANCE



■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర|| ✆ 9642796420, 9642796421 [O-595421]

ASTROLOGY



■ వాస్తు, జ్యోతిష్యము, హస్త, యంత్ర, ప్రశ్న, వివాహ, కుజదోష, ప్రేమ, రత్న,కోర్టు,శ్రీచక్ర, సర్వదోష, లగ్నాదులకు జ్యోతిష్య చక్రవర్తి, మల్లికార్జునశర్మ ✆ 0866-2478043, 6630153, 92464 91055 [B-452]

■ కేరళ క్షుద్ర మాంత్రిక జ్యోతిష్యం. మీ ఎటువంటి సమస్యలకైనా 2 గం||లలో పరిష్కారం చూపబడును. స్త్రీ, పురుష వశీకరణ 100% గ్యారంటీ. పండిత్ వామన్ భట్. 72888 01008 [V- 680253]

VASTHU

■ RK వాస్తు విద్వాన్. వాస్తులో మంచి అనుభవం. మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థలు వాస్తులోపం వలన కలిగే కష్టనష్టములు వాటి పరిష్కారం కొరకు ✆ 87905 74488 [B-442]

యాత్రలు



■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారధం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

MEDITATION

■ మనిషి మోక్షము కొరకు జీవించవలెనని భగవంతుని ఆదేశం. ఎన్ని శక్తియుక్తులు ఉన్నప్పటికీ, మరణమును, మరణాంతరం భగవంతుని తీర్పును తప్పించుకోలేము. మోక్షముకొరకు దివ్యధ్యానము చేయండి.8897366364 [H-618588]

PEST CONTROL



■ చెదల నివారణకు భారతదేశం పెస్ట్ కంట్రోల్. చెదలకు 5 సం||లు, బల్లులు, బొద్దింకలకు 6 నెలలు, వాసన లేని మరకలు పడనివి. Off. VIJ ✆ 94411 06194, 98669 30889 [B-599]

■ చెదల నివారణ సంస్థ Dr. Sarup's Pest Control Pvt Ltd., 50 సం||లు పూర్తి అనుభవం కల్గిన సంస్థ. ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 2435120, 99480 93509, 92917 01348 [B-599165]

MOSQUITO NET

■ Image మస్కిటోనెట్స్ డోర్స్ విండోస్, మాడ్యులర్ కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్ రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98661 56677, 98494 23555 [B-599166]

ఆధ్యాత్మికం

■ శ్రీ వాగ్దేవి ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం. 5 నెం. బస్ రూట్, అమ్మ కళ్యాణ మండపం ఎదురు రోడ్డు, శ్రీ శివగిరి క్షేత్రం. ఫేస్ బుక్ నందు sivagirivijayawadaని Like or Follow చేయగలరు. [B-599061]

BANQUET HALL



■ Hotel Kosala: వివాహాది మరియు ఇతర శుభకార్యములకు 5 Function / Conference Halls. 20-600 మంది వరకు కలవు. South India Shopping Mall ప్రక్కన, ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 88855 32844, 88855 32877 [B-599106]

COMPUTERS



■ న్యూ కంప్యూటర్ @ 8,999/- యూజ్డ్ కంప్యూటర్ @ 4,999/- సర్వీస్ & రెంటల్ at ur Door Step. A.S. Computers. ✆ 0866-667007, 9642333786 [B-884459]

INSURANCE

■ LIC Jeevan Akshaya Plan Closing very Shortly, So, Deposit for Higher Rate of Interest for Life Time Guaranteed Scheme. TY Gupta ✆ 98855 81774 [B-471]

MARRIAGE SERVICES



వధువులు కావలెను

■ కాపు, 30, కెనరా బ్యాంక్ జాబ్, 50వేలు/ IDBI బ్యాంక్‌లో జాబ్ 50వేలు/ ట్రెజరీలో జాబ్ 35వేలు రజక SBIలో 25వేలు/సేల్స్ ట్యాక్స్‌లో 25వేలు, GMCలో 31వేలు. Ph: 81256 01892 [G-597379]

వరులు కావలెను

■ యాదవ,M.Tech,లెక్చరర్/ముస్లీంGovtటీచర్స్, 30వేలు/కాపు B.Tech, SBI బ్యాంక్ 35వేలు/ కాపు B.Tech, సాఫ్ట్‌వేర్ 45వేలు/ ముస్లీం డైవర్సీ, ప్రొఫెసర్ జాబ్. Ph: 81256 01892 [G-597380]



■ Wanted Mechanics for Rotavators Age below 30yrs and Female Clerk with Computer Knowledge to work at Kankipadu. ✆ 9989771188, 9989771199. [B-884190]

■ షాపులో పనిచేయుటకు లేడీ అసిస్టెంట్ మరియు లేడీ D.T.P. ఆపరేటర్ కావలెను. లెనిన్ సెంటర్, విజయవాడ. సంప్ర: ✆ 9948234934, 9494183434. [B-601300]

■ ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు ఆఫరేషన్ మేనేజర్-1 (Ex. సర్వీస్/సివిల్) ఫీల్డ్ ఆఫీసర్స్-4, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్-2 & హాస్పిటల్‌లో వార్డ్ బాయ్స్, హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. సంప్ర|| ✆ 8790006155. [B-599101]

■ బ్యాంక్ లోన్స్ చేయుట కొరకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M), టెలీకాలర్స్ (F) కావలెను. జీతం + కమీషన్. Sanghamithra Bank Loans. ✆ 97010 74559, 8096613756. [B-599200]

■ అర్జంటు బ్యానర్స్‌లో పనిచేయుటకు ఫోటోషాపి తెలిసిన డిజైనర్స్ (M/F) కావలెను. అనుభవం అవసరం లేదు. సంప్ర|| ✆ 9291634729, 9030517909. [B-609335]

■ కంప్యూటర్ + ఇంటర్‌నెట్ బాగా తెలిసిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర|| ✆ 8897411792, 9030930951. [B-609470]

■ ప్రముఖ ఆటోమొబైల్ షాపులో పనిచేయుటకు హెల్పర్స్, సేల్స్‌మెన్స్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. మనోజ్ ఆటోమొబైల్స్, గవర్నరుపేట, విజయవాడ-2. ✆ 9000778748, 9502814024. [B-609472]

■ Wanted Lady Office Assistant. Q: Inter/Degree, D.No. 11-62-48, 2nd Floor, Radham Centre, Canal Road, VJA-1. A. Prasad Babu. ✆ 98484 30221, 94401 97771. [B-609469]

■ ప్రముఖ శాఖలో పనిచేయుటకు ఫిక్స్‌డ్ శాలరీ (P/F) పై 28-65 Years, Qly: Degree, హౌస్ వైఫ్స్, రిటైర్డ్ పర్సన్స్, నిరుద్యోగులు, చిన్న వ్యాపారులకు అవకాశం. ✆ 9989226992. [B-884231]

■ Wanted Managers for MNC Company. Part / Full Time. Age : 25+, House wifes, Retired Employees also eligible. ✆ 78428 40172 [B-606]

■ Wanted Nursing Staff (GNM) with 3-5 years Experience for work at Dr. Madhu Super Speciality Hospital, Vijayawada. ✆ 89856 69774, 98483 39984 [B-522]

■ Wanted Telecallers (only female) for Idea Cellular. Contact : ✆ 92464 15300 [B-1315]

■ కంప్యూటర్ సర్వీసింగ్ సెంటర్ నందు పనిచేయుటకు అనుభవం గల టెక్నీషియన్స్ కావలెను. అర్హతను బట్టి జీతం + అలవెన్సులు ఇవ్వబడును. ✆ 96401 99 995, 96405 99 991 [B-475]

■ ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు వంటమేస్త్రి & అసిస్టెంట్ వంట మేస్త్రి (మగ / ఆడవారు) కావలెను. సంప్రదించండి ✆ 98480 37930 [B-479]

■ Wanted Lady Teachers : 6th-10th Social & English. * ఆయాలు కావలెను. Ideal English Medium School, Ramanadham St, Kasthuribaipet, VJA ✆ 92467 78989 [B-1322]

■ సంజీవని మెడికల్స్ పటమట నందు పని చేయుటకు అనుభవం గల సేల్స్‌బాయ్స్ కావలెను. అపోలో, మెడ్‌ప్లస్ చేసిన వారికి ప్రాధాన్యత. ✆ 98488 93663, 77298 33078 [B-523]

■ MNC లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫ్రెషర్స్ / ఎక్స్‌పీరియన్స్ Good Salary + Incentive బైక్‌మస్ట్. Age : 25 to 35, ✆ 81797 59323, 79971 01111 [B-482]

■ ప్రముఖ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ (M/F) Q: MBA, Degree, Age: 25 to 40Y. మంచి జీతం + ఇన్సెంటివ్స్. నో టార్గెట్స్. ✆ 91103 41480, 8367596843. [B-884219]

■ మంచి జీతం వున్న జాబ్ కోసం ఎదురు చూస్తున్నారా! Grow సంస్థ ద్వారా శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. సంప్ర|| ✆ 91777 63176, 90007 14836 [B-1748]

■ 10th / Inter / Deg / చదివిన టెలికాలర్స్ / రిసెప్షనిస్టులు / ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. ✆ 94912 01181, 0866-2571129 [B-609293]

■ ఇంటి వద్దనే ఉండి చేసుకొనుటకు Part Time / Full Time Wroks కలవు. Age Limit 18-30yrs. Contact: 90526 48657, 7799529013. [B-599175]

■ ఇంట్లో ఖాళీగా వుంటూ, బయటకువెళ్ళి ఉద్యోగం చేయలేనటువంటి గృహిణులకు మరియు యువతులకు శుభవార్త. మీ ఇంటి వద్దే వుంటూ మేమిచ్చిన సిమ్‌కార్డ్‌తో మరియు మేమిచ్చిన డేటాతో ప్రతి రోజూ టెలీకాలింగ్ చేస్తూ డబ్బులు సంపాదించే అవ కాశం. జీతం ఫిక్స్‌డ్. నో టార్గెట్. ✆ 70956 60878 [B-60]

■ ప్రముఖ A.C. వాలా కంపెనీలో వర్క్ చేయు టకు B.D.M.'s, మార్కెటింగ్ మేనేజర్స్, A.C. టెక్నీషియన్స్, హెల్పర్స్, మరియు డ్రైవర్లు కావలెను. ఫిక్స్‌డ్ జీతం. ✆ 70956 60878 [B-59]

■ స్త్రీ/పు|| క్లర్క్స్ రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్, హార్డ్‌వేర్స్, అటెండర్, B.Tech, MBA, Degree, రిటైర్డ్ అయిన వారు సంప్ర|| ✆ 94904 16355, 94401 57931. [B-1068]

■ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, విజయవాడలో పనిచేయుటకు మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్స్ మరియు లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ. జీ: 14K-16K. ✆ 9701817615. [B-599077]

■ Cepro Building Systems (P) Ltd. VJA. We Require Sales Executives Qly: MBA Fresher / Experience & 2 Wheller. Salary Negotiable. ✆ 88855 735 66. [B-599242]

■ Foton Decors (విజయవాడ) సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన 3డి స్టూడియో మ్యాక్స్ డిజైనర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ కావలెను. టూ వీలర్ తప్పనిసరి ✆ 93464 19999 [B-92]

■ కృష్ణాజిల్లా, ముదినేపల్లి, కైకలూరు ఏరియాలో ప్రముఖ టైల్స్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. వ|| 25 టు 50లోపు ✆ 92463 25282 [B-599197]

■ మచిలీపట్నం గోల్డ్‌కవరింగ్ షాపులో అర్జంట్‌గా చేయుటకు డిగ్రీ కలిగిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. స్థానికులకు మాత్రమే. మంచి జీతం, సం : 9290844754 [B-579390]

■ లేడీ హెల్పర్, హిందువు, 30 సం||లోపు 10th Pass / Fail. సీతారామపురం ఫర్నిచర్ షాపులో 10am to 8.30 pm చేయుటకు కావలెను. మంచి జీతం+ భోజనం + రూట్ పాస్. ✆ 9247288381. [B-599066]

■ Shop Incharge Female Inter / Degree 18-28 Yrs. Preferably resident of Mohalraj-puram area & nearby. Details SMS only. No Calls are attended. ✆ 98481 19343 [B-1289]

■ Openings in audit firm Send Resume to gnr2012it@gmail.com Contact : 94901 79570 [B-138]

■ ముస్లిం & క్రిస్టియన్ మైనార్టీలలో గల నిరుద్యోగ యువతీ/యువకులకు క్రింది విభాగాలలో ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పించబడును. శిక్షణ కాలమందు నెలకు 1500 స్టైఫండ్ ఇవ్వబడును. వ: 18-35 సం|| లోపు. ఎలక్ట్రీషియన్స్ & హోమ్ అప్లైయెన్సెస్ రిపేరు: మిక్సీ, గ్రైండర్, వాషింగ్ మిషన్, A/c & గీజర్. అ: 5th ఆపైన. కంప్యూటర్ హార్డ్‌వేర్ & నెట్‌వర్కింగ్: అ: 10th Pass. కుట్టుమిషన్ ఆపరేటర్: కోర్సు పూర్తి చేసిన వారికి కుట్టుమిషన్ ఉచితం. కోర్సు వ్యవధి: 2-3 నెలలు, సీట్లు పరిమితం. రిజిస్ట్రేషన్ కొరకు: ధనేకుల కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రై||లి||, NTR హెల్త్ యూనివర్శిటీ ఎదురుగా, విజయవాడ-8. ✆ 9032447666, 9032147666. [B-884468]

■ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. స్త్రీలు, క్రొత్త వారికి ప్రాధాన్యత. ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. Q: ఇంటర్ / డిగ్రీ / డిప్లొమా పాస్/ఫెయిల్. ✆ 9848189218, 73866 08708 [B-599182]

■ ప్రముఖ Idea షోరూం నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలీకాలర్స్ కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ (or) కమీషన్ పద్ధతి కలదు ✆ 96669 86333, 8885 222 321 [B-599235]

■ Wanted Primary (Nursery to 2nd Class) Teachers. Fluency English & Study Teachers at Madhura nagar, VJA ✆ 97050 66878, 90104 52818 [B-454]

■ టెక్స్‌టైల్స్ మరియు రెడిమేడ్ షోరూంలో పనిచేయుటకు లేడీస్ మరియు జెంట్స్, అనుభవం కల్గిన HR కావలెను. సంప్రదించండి: సెల్ : 80745 61247. [N-6996]

■ IDEA Store Recruiting Female Tele Calling Staff For Ashok Nagar, Vijayawada. Contact : 70363 73722. [NA-7236]

■ విజయవాడలో ప్రముఖ అడ్వటైజింగ్ ఏజెన్సీలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 25సం||లోపు యువకులు కావలెను. జీతం:8,000 + T.A + D.A బ్యాచిలర్ వసతి సం.94914 14477. [P- 2585]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597439]

■ పాలకొల్లులో పాండురంగా మెగా ఐస్ పార్లర్ నందు పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం రూమ్ + భోజనం + టిఫిన్ ఉచితం సెల్ : 9346621376. [P-872740]

■ టాక్స్ పనులను (Business Accounts, GST, TDS, ESI, PF) విజయవాడలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. 92929 59527 [V- 1022]

■ వంటమాస్టర్లు కావలెను. అనంతపురం నగరంలో ప్రముఖ హోటల్ నందు పనిచేయడానికి మంచి అనుభవము కల్గిన వంట మాస్టర్లు (టిఫెన్, భోజనము), వర్కర్లు కావలెను. వసతి సౌకర్యము కల్పించబడును. సెల్ : 9441143515. [A-1022]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265 [C-860774]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ కేశినేని కార్గో క్యారియర్స్ కొరకు అనుభవజ్ఞులైన (HTV) లైసెన్స్‌డ్ డ్రైవర్స్ కావలెను. ఒరిజినల్ లైసెన్స్‌తో సంప్రదించండి. 9618272233 [H-616924]

■ F.O ,S.O ,D.O ,D.M , Part Time , Full Time ఉద్యోగము చేస్తున్న వారు కూడా Per Month Rs. 5000/- to 50,000/ సంపాదించుకోగల పెద్ద పేరున్న విజయవాడ ,గుంటూరు , కంపెనీలో వర్క్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను . సెల్: G.M 93471 90234 , 94938 59242. [P-856324]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam

జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) ప్రైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

Who is the author of "I Do What I Do"?




N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh
   4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28^{th} marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:
7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు

1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు



అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.

ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కృష్ణాజిల్లా | ఆదివారం | ఆగస్టు | 27 | 2017 సాక్షి

ఆర్‌ఎంపీలకు ఇచ్చిన జీవోను తక్షణమే రద్దు చేయాలి

ఐఎంఏ నేతలు

గుంటూరు మెడికల్ : ఆర్‌ఎంపీ, పీఎంపీలకు గుర్తింపునిస్తూ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ నాగళ్ళ కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గుంటూరు ఐఎంఏ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు నిస్తూ ప్రభుత్వం జీవో ఇవ్వడాన్ని ఐఎంఏ ముక్తకంఠంగా ఖండిస్తుందని తెలిపారు. దానిని తాము ఏమాత్రం ఆమోదించమని స్పష్టం చేశారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఎంబీబీఎస్, అంతకంటే పై అర్హత ఉన్నవారు మాత్రమే అల్లోపతి మందులు రాయాలని చెప్పారు. ప్రభుత్వం ఆశ, ఏఎన్‌ఎంలకు శిక్షణ ఇచ్చి వారిని వైద్య సేవలకు వినియోగించుకోవాలని, అప్పుడే శిక్షణ ఇచ్చేందుకు తాము ముందుకు వస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆర్‌ఎంపీలకు ఇచ్చిన జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఈదర కృష్ణమూర్తి, సెక్రటరీ డాక్టర్ ఆవుల శ్రీనివాస్, జాయింట్‌సెక్రటరీ డాక్టర్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు, డాక్టర్ నందకిషోర్, డాక్టర్ విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్, లే అవుట్ నిబంధనలు ముందే చెప్పండి

సర్వేయర్లు, ఆర్కిటెక్ట్‌లకు సీఆర్‌డీఏ అధికారి సూచన

విజయవాడ : బిల్డింగ్, లే అవుట్ల ప్లాన్ల కోసం వచ్చే వారికి ముందే నిబంధనలన్నీ చెప్పాలని సీఆర్‌డీఏ ప్లానింగ్ డైరెక్టర్ వి.రాముడు సర్వేయర్లు, ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లకు సూచించారు. సీఆర్‌డీఏ పరిధిలో అనధికారిక నిర్మాణాలు, లేఅవుట్లు పెరిగిపోతున్న నేపథ్యంలో శనివారం వారితో విజయవాడలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సడ్ సర్వేయర్లు నిబంధనలన్నీ కచ్చితంగా తెలుసుకుని ఉండాలని చెప్పారు. ఎవరైనా అనుమతుల కోసం వచ్చినప్పుడు వాటిని వివరించాలని తెలిపారు. అప్పుడు లేఅవుట్లు, నిర్మాణాల్లో ఎటువంటి అక్రమాలు జరిగే అవకాశం ఉండదన్నారు. రోడ్ల వెడల్పు, ఖాళీ స్థలాలు, పార్కింగ్ ప్రదేశాలపై సర్వేయర్లు పలు అనుమానాలు లేవనెత్తగా రాముడు వాటికి సమాధానమిచ్చారు. నిబంధనల ఉల్లంఘన జరక్కుండా ముందే చూసుకోవడం వల్ల తర్వాత న్యాయపరమైన ఇబ్బందుల్లో చిక్కుకోకుండా ఉండొచ్చని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినా, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ప్లాన్లు తీసుకువచ్చినా మూడేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో అనుమతులిచ్చే విధానంపై కొందరు అభ్యంతరం చెప్పగా ప్రజలు కార్యాలయం చుట్టూ తిరక్కుండా, ఎవరి వల్లా ఇబ్బంది పడకుండా ఉండేందుకే ఈ విధానాన్ని ప్రవేశపెట్టారని, దాన్ని అందరూ పాటించాలని వివరించారు. అనంతరం ఓపెన్ ఫోరంలో 20 దరఖాస్తులు రాగా అన్నింటినీ పరిశీలించి వెంటనే అనుమతులిచ్చినట్లు చెప్పారు.

యూనివర్శిటీలో యూజీసీ బృందం పరిశీలన

ఏఎన్‌యూ: ముగ్గురు సభ్యుల యూజీసీ బృందం శనివారం ఏఎన్‌యూని సందర్శించింది. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఎంహెచ్‌ఆర్‌డీ దేశ వ్యాప్తంగా యూనివర్శిటీల్లో అమలవుతున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అధ్యయనానికి యూజీసీ నిపుణులతో బృందాలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా యూజీసీ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, భారతీయ విద్యాపీఠ్ (పూణే)కి చెందిన రాజారాం, తెలంగాణ రాష్ట్ర స్కిల్‌డెవలప్‌మెంట్ డైరెక్టర్ స్వామి ఏఎన్‌యూని సందర్శించారు. ఏఎన్‌యూ ఆర్ట్స్, కామర్స్, లా, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలతోపాటు యూనివర్శిటీలోని పరిపాలన, కార్యనిర్వహణ కార్యాలయాలను సందర్శించారు. ఆయా విభాగాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం అంశాలను పరిశీలించారు. అన్ని అంశాలతో కమిటీ నెలరోజుల్లో ఎంహెచ్‌ఆర్డీకి నివేదిక సమర్పించనుంది. నివేదిక ఆధారంగా ఎంహెచ్‌ఆర్డీ యూనివర్శిటీకి ర్యాంకు ఇస్తుంది. కమిటీ వెంట వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య కేఆర్‌ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ ఉన్నారు.

గవర్నర్ నరసింహన్‌కు అర్బన్ ఎస్పీ స్వాగతం



గుంటూరు ఈస్ట్ : మంగళగిరిలోని లక్ష్మీ నరసింహస్వామిని సందర్శించేందుకు వచ్చిన ఉభయరాష్ట్రాల గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహన్‌ను శనివారం అర్బన్ ఎస్పీ విజయరావు మంగళగిరిలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి పౌరసన్మానాన్ని పురస్కరించుకుని సచివాలయం వెలగపూడి మార్గాలలో బందోబస్తు ఏర్పాట్లను అర్బన్ ఎస్పీ సి.హెచ్.విజయరావు శనివారం పర్యవేక్షించారు.

వస్త్రలత జాగాలో పోలీసుల పాగా

జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఇంటికి కూత వేటు దూరంలో ఉన్న వస్త్రలత కాలనీకి చెందిన 2,300 గజాల స్థలాన్ని పోలీస్‌శాఖకు గొల్లపూడి పంచాయతీ కట్టబెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు రూ.11.50 కోట్ల విలువైన స్థలం కాలనీ అవసరాలకు వినియోగించకుండా పోలీసుశాఖకు బదలాయించడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి దేవినేని తక్షణం జోక్యం చేసుకుని తమ స్థలం తమ అవసరాలకే ఉపయోగించేలాగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



జాతీయ రహదారి పక్కనే ఉన్న వస్త్రలత స్థలంలో పోలీస్‌శాఖ మట్టితోలిన దృశ్యం

- వస్త్రలత కాలనీ స్థలం పోలీస్‌శాఖకు కట్టబెట్టిన గొల్లపూడి పంచాయతీ
- రూ.11.50 కోట్ల విలువైన స్థలంలో మోడల్ స్టేషన్ నిర్మాణానికి సన్నద్ధం
- కాలనీ అవసరాలకే వినియోగించాలని స్థానికుల డిమాండ్
- మంత్రి దేవినేని ఉమా నియోజకవర్గంలో రగడ

సాక్షి, విజయవాడ :

విజయవాడ రూరల్ గొల్లపూడిలో 9.47 ఎకరాల్లో వస్త్రలత కాలనీ ఉంది. ఇక్కడ అందరూ పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలే. ఈ కాలనీ ఏర్పడినప్పుడు జాతీయ రహదారి పక్కనే ఉన్న 2,300 గజాల స్థలాన్ని ఉడాకు కాలనీ వాసులు ఇచ్చారు. అప్పటి నుంచి ఈ స్థలాన్ని మెరక చేసి ఇందులో కమ్యూనిటీ హాల్, పార్కు, హెల్త్ సెంటర్, ఆలయం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ స్థలం విలువ సుమారు రూ.11.50 కోట్ల వరకు ఉంటుంది. అయితే ఇటీవల ఈ స్థలాన్ని గొల్లపూడి పంచాయతీ పోలీస్‌శాఖకు ఇచ్చింది. 'పోలీస్ కమిషనర్ కోరిక మేరకు మొత్తం స్థలాన్ని పోలీస్‌శాఖకు ఇస్తున్నట్లు ' తీర్మానం చేసింది. ఈ స్థలం బదలాయించే విషయంపై కనీసం కాలనీ వాసులతో చర్చించలేదు. అలాగే ఉడా నుంచి కాకుండా గొల్లపూడి గ్రామ పంచాయతీ తీర్మానంతో దీన్ని బదిలీ చేశారు.

మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణం..

ఇక్కడ మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మించేందుకు పోలీస్ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. దీంతో స్థానికులు దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కాలనీ వాసులకు ఉపయోగపడే కార్యక్రమానికి కాకుండా పోలీస్ స్టేషన్‌కు స్థలాన్ని కేటాయించడం సరికాదని చెబుతున్నారు. స్థలంలో తమ అవసరాలకు కనీసం ఒక్క గజం కూడా ఉపయోగించకుండా పోలీస్‌శాఖకు ఇవ్వడంపై ఆందోళన చెందుతున్నారు.

కాలనీలో సౌకర్యాలు నిల్..

వస్త్రలత కాలనీ సొసైటీ 1977లో ఏర్పడింది. 1983లో ఈ స్థలంలో 219 ప్లాట్లు వేసి కాలనీ వాసులకు ఇచ్చారు. ప్రస్తుతం ఇక్కడ 110 ఇళ్లలో సుమారు 1000 మంది పైగా జీవనం సాగిస్తున్నారు. అయినా కాలనీలో కనీస వసతులు కరువయ్యాయి. రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతాయో పంచాయతీ వారికే తెలియదు. నదీ తీరంలో ఉన్నా తాగునీటికి ఎప్పుడూ కటకటే. ఇక రాత్రులు పాములు, విష పురుగులు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ఇక్కడ ఉన్న పంట కాల్వలో నీరు ఎప్పుడూ నిల్వ ఉండటంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. వీటితో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పట్టించుకోని మంత్రి ఉమా..

స్థానికులు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా.. ఈ నియోజవర్గం నుంచి ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచిన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించలేదు. ఇప్పుడు మాత్రం కాలనీకి చెందిన స్థలాన్ని పోలీసులకు ఇచ్చేశారు. ఇప్పటికైనా మంత్రి ఉమా జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోతే న్యాయ పోరాటం చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేస్తున్నారు.

పశుసంపదను కాపాడుకోవాలి

- ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు
- ప్రత్తిపాడులో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి గిత్తల బండ లాగుడు పోటీలు

ప్రత్తిపాడు : పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు అన్నారు. ప్రత్తిపాడులో శుక్రవారం నందమూరి తారక రామారావు మెమోరియల్ రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి గిత్తల బండలాగుడు ప్రదర్శన పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక పెట్రోలు బంకు సమీపంలోని కాకాని వెంకట్రామయ్య క్రీడాప్రాంగణంలో ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. పోటీల్లో తొలిరోజు రెండు పళ్ల విభాగంలో గుంటూరు, ప్రకాశం, వైఎస్‌ఆర్ జిల్లాకు చెందిన 15 జతలు పోటీల్లో పాల్గొన్నాయి. శుక్రవారం పోటీలను ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ప్రారంభించారు.

రెండు పళ్ల విభాగంలో విజేతలు..

శుక్రవారం రెండు పళ్ల విభాగంలో విజేతల వివరాలను కమిటీ సభ్యులు శనివారం ప్రకటించారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి గిత్తలు 3,612.1 అడుగులు లాగి ప్రథమ స్థానంలో, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు, చిత్రంలో ప్రజాప్రతినిధులు తదితరులు


గోవింద్‌రెడ్డి గిత్తలు 3,600 అడుగులు లాగి ద్వితీయ స్థానం, అదే గ్రామానికి చెందిన నుసుం బైపురెడ్డి గిత్తలు 3,557.8 అడుగులు లాగి తృతీయ స్థానం, గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన కనగాల అచ్చియ్య జత 3,365 అడుగులు లాగి నాల్గో స్థానం, ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం గంగన్నపాలెం గ్రామానికి చెందిన ఉమ్మారెడ్డి వెంకటేశ్వరమ్మ జత 3,332.5 అడుగులు లాగి ఐదో స్థానంలో నిలిచాయి. వైఎస్సార్ జిల్లా కడప రూరల్ మండలం అలంకానిపల్లె గ్రామానికి చెందిన రెడ్డిచెర్ల వెంకటరామిరెడ్డి జత 3,300 అడుగులు లాగి ఆరో స్థానం, గుంటూరు జిల్లా నరసరావుపేట అగ్రహారానికి చెందిన చందోలు కోటేశ్వరరావు జత 3,076.8 అడుగులు లాగి ఏడో స్థానం, గుంటూరు





పోటీల్లో బండలాగుతున్న ఒంగోలు జాతి గిత్తలు

జిల్లా పొన్నూరు మండలం వల్లభరావుపాలేనికి చెందిన కొండబోలు ఫణికుమార్ (ఒకగిత్త), ప్రకాశం జిల్లా పర్చూరు మండలం అడుసుమల్లి గ్రామానికి చెందిన నాయుడు నవరత్నం (ఒక గిత్త)ల జోడి 3,032 అడుగులు లాగి ఎనిమిదో స్థానం, గుంటూరు జిల్లా కొల్లిపర మండలం కొల్లిపర గ్రామానికి చెందిన గుదిబండి మణికంఠారెడ్డికి చెందిన గిత్తలు 3,000 అడుగులు లాగి తొమ్మిదో స్థానం, గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన మేకల శోభారాణికి చెందిన గిత్తలు 2,982 అడుగులు లాగి పదో స్థానం సాధించాయి. వీరికి బహుమతులు అందజేశారు. పోటీలకు వ్యాఖ్యాతలుగా నూతలపాటి సుబ్బారావు, సూరపేని రాధాకృష్ణమూర్తి, దుర్గి శ్రీనివాసరావులు వ్యవహరించారు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo	b	o	o	t	i	e	s	i	g
bridge	b	a	h	u	v	a	q	n	o
forest	a	h	i	p	p	o	m	e	e
finger	s	t	e	k	c	i	r	c	l
dragon	m	e	f	i	n	g	e	r	c
bicycle	d	r	a	g	o	n	w	v	y
cricket	i	b	r	i	d	g	e	l	c
booties	z	m	d	s	a	n	w	s	i
	l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



కాపలాదారుడే కాలయముడు

- వీడిన మాజీ సర్పంచ్ హత్య కేసు మిస్టరీ
- ముగ్గురు నిందితులు అరెస్టు
- డబ్బు విషయమే హత్యకు దారితీసింది

మండవల్లి(కైకలూరు) : చేపల చెరువుపై కాపలాదారుడే కాలయముడై యజమానిని హత్య చేశాడు. మండవల్లి మాజీ సర్పంచ్ బోడావుల కృష్ణారావు హత్య కేసు చిక్కుముడి ఎట్టకేలకు వీడింది. స్థానిక పోలీసుస్టేషన్‌లో గుడివాడ డీఎస్పీ పి.మహేష్ నిందితులను శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టి కేసు వివరాలు వెల్లడించారు. అయ్యవారి రుద్రవరం రహదారిలో మృతుడికి చేపల చెరువు ఉంది. దీనిపై కాపలాదారుడిగా పనిచేయడానికి కైకలూరు మండలం ఆచవరం గ్రామానికి చెందిన కుంచే దుర్గారావు (24), భార్య వేలంగిణి, కుతూరు కలసి రెండేళ్లుగా పనిచేస్తున్నారు. ఇటీవల కాలంలో చెరువుపై కోళ్లు, గొర్రెలు, కొన్ని సామగ్రి పోయాయి. ఈ విషయమై యజమానికి, దుర్గారావుకు వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో యజమాని మరో వ్యక్తికి లీజుకు చెరువును ఇస్తున్నానని, ఖాళీ చేసి వెళ్ళిపోవాలని దుర్గారావుకు చెప్పాడు. నాకు రూ.35వేలు జీతం బాకీ ఉన్నారని వాటిని చెల్లించాలని యజమానిని కోరాడు. ఈ విషయమై కొద్ది రోజులుగా ఇద్దరి మధ్య గొడవ జరుగుతోంది. యజమానిని హత్య చేయాలని నిర్ణయించుకున్న దుర్గారావు ముదినేపల్లి మండలం చిగురుకోటకు చెందిన తన స్నేహితుడు పేరం ఏసుబాబు (23)ని చెరువు వద్దకు రమ్మన్నాడు. చెప్పిన పనిచేస్తే రూ.10వేలు ఇస్తానని అన్నాడు. పెదపాలపర్రు మండలం దూలవానిగూడెంకు చెందిన తన భార్యకు బావ వరసైన ఇసకపల్లి నాగేంద్రబాబును రమ్మన్నాడు. ముగ్గురూ చేరుకున్న తర్వాత ఈ నెల 22న రాత్రి 1 గంటకు దుర్గారావు తన యజమానికి ఫోను చేసి చెరువు వద్ద దొంగలు వస్తువులను తీసుకెళుతున్నారని ఫోన్ చేశాడు. యజమాని వాహనంపై అయ్యవారిరుద్రవరం రోడ్‌లో యార్లగడ్డ నారాయణరావు చెరువు వద్దకు రాగానే ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం నాగేంద్రబాబు వాహనంపై వస్తున్న యజమాని కృష్ణారావును ఆపాడు. వెంటనే కత్తితో పొడిచాడు. అతను పెద్దగా అరవడంతో సమీపంలో నక్కిన దుర్గారావు, ఏసుబాబులు వచ్చి రాడ్‌తో తలపై కొట్టారు. కృష్ణారావు ప్రాణాలు వదిలాడు. శవాన్ని వాహనంపై తీసుకెళ్ళి డొంకరోడ్డులో పడవేసి అందరూ పరారయ్యారు. ముగ్గురు నిందితులను ఆవచరం గ్రామంలో అదుపులోకి తీసుకున్నారు. జైలుకు తరలించారు. కేసును ఛేదించటంలో ప్రతిభ చూపిన సీఐ రవికుమార్, మండవల్లి ఎస్ఐ మణికుమార్‌లను డీఎస్పీ అభినందించారు.

రేపు నిమ్రాలో ఫార్మా-డీ, బీ-ఫార్మసీ కౌన్సెలింగ్

జూపూడి(ఇబ్రహీంపట్నం): స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో ఫార్మా డీ, బీ–ఫార్మసీ (సింగిల్‌విండో –2) కౌన్సెలింగ్ 28వ తేదీన నిర్వహించనున్నట్లు క్యాంపు అధికారి డాక్టర్ తమ్మినేని నారాయణమూర్తి శనివారం తెలిపారు. కళాశాలలో సోమవారం ఉదయం 9.00గంటలకు ముస్లిం మైనార్టీ విద్యార్థులు, మధ్యాహ్నం 12.00 గంటల నుంచి అన్ని వర్గాల విద్యార్థులకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. ఇంటర్‌మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ చదివిన విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెల్లరేషన్‌కార్డు, ఆధార్, ఎంసెట్, విద్యా సంబంధమైన అన్ని ఒరిజనల్ సర్టిఫికెట్లు వెంట తీసుకుని రావాలని ఆయన కోరారు. వివరాలకు 9010786786 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నేడు పున్నమిఘాట్‌లో హ్యాపీసండే

విజయవాడ సెంట్రల్ : నగర ప్రజలకు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందించే హ్యాపీ సండే కార్యక్రమాన్ని ఆదివారం భవానీపురం పున్నమి ఘాట్ వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ జె.నివాస్ తెలిపారు. ఒన్‌టౌన్, భవానీపురం, విద్యాధరపురం, కబేళా ప్రాంతవాసుల కోరిక మేరకు ఈ దఫా అక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. డూండీసేవా సమితి ఆధ్వర్యంలో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు హ్యాపీసండే నిర్వహిస్తామని తెలిపారు. నగర ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఉచిత మధుమేహ పరీక్షలు

లబ్బీపేట(విజయవాడ): ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఆధ్వర్యంలో ఆదివారం మధుమేహ రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎంవీ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గవర్నర్‌పేటలోని ఐఎంఏ హాలులో ఉదయం 8 నుంచి 12 గంటల వరకూ నిర్వహించే ఈ శిబిరంలో రూ.2 వేలు విలువ చేసే నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.

వైద్య పరీక్షల అనంతరం నెలకు సరిపడా మందులు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. నగర ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య సేవలు పొందాలని డాక్టర్ ఎంవీ రావు తెలిపారు.

కల్చరల్ సెంటర్‌ను సందర్శించిన పునరావాస కమిషనర్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): రాష్ట్ర జలవనరుల శాఖలో పునరావాస (ఆర్ అండ్ ఆర్) కమిషనర్ గొర్ల రేఖారాణి ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతిని శనివారం ఉదయం సందర్శించారు. సెంటర్‌లో ఉన్న వారసత్వ స్థలాలు, కట్టడాల చిత్రాలు, బుద్ధుని శిల్పాలను ఆమె పరిశీలించారు. ఆంధ్రుల చరిత్ర సంస్కృతి, సాహిత్య వారసత్వ కట్టడాల పరిరక్షణకు సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యకలాపాలకు సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ఆమెకు వివరించారు.



కల్చరల్ సెంటర్‌లోని చిత్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

హరిణి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ స్టార్ట్ సరికొత్త సీటీ 100బైక్ విడుదల



ఇబ్రహీంపట్నంలో ఎలక్ట్రిక్ స్టార్ట్ సీటీ 100 బైక్ ఆవిష్కరిస్తున్న మేనేజర్ నారాయణ, సిబ్బంది

ఇబ్రహీంపట్నం: ఎలక్ట్రిక్ స్టార్ట్ కలిగిన సరికొత్త బజాజ్ సీటీ 100 బైక్‌ను ఇబ్రహీంపట్నం వరుణ్ మోటార్స్ షోరూమ్‌లో కంపెనీ మేనేజర్ నారాయణ శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బజాజ్ ఆటో బైక్‌ల్లో అత్యంత ప్రజాదరణ పొందిన సీటీ100బైక్ ఎలక్ట్రిక్ స్టార్ట్‌తో విప్లవాత్మకమైన మార్పులతో కస్టమర్లకు చేరువైందన్నారు. అత్యధిక మైలేజీ, అత్యుత్తమ నాణ్యత, తక్కువ ధరలో లభిస్తుందని తెలిపారు. బ్లాక్‌విత్ సిల్వర్ అండ్ రెడ్ డెకాల్స్, బ్లాక్ విత్ సిల్వర్ అండ్ బ్లూడెకాల్స్, రెడ్ వంటి ఆకర్షణీయమైన మూడు గ్రాఫిక్ రంగుల్లో లభిస్తున్నాయని పేర్కొన్నారు. సంస్థ తరపున నల్లమోతు మహేష్, పీవీ సత్యన్నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

రజకుల సమస్యలపై రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా

సీహెచ్‌వీ రెడ్డియ్య

కంకిపాడు : రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కవరపు వెంకట రెడ్డియ్య చెప్పారు. శనివారం సాయంత్రం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. బ్యాంకులతో నిమిత్తం లేకుండా ప్రతి సొసైటీకి రుణాలు మంజూరు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన వృత్తిదారులకు నెలకు రూ 2500 పింఛను ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రజకులకు చెరువులు కేటాయించి హక్కులను పరిరక్షించాలని, వృత్తిరీత్యా చనిపోయిన రజకులకు రూ 5 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులు ఉన్న గ్రామాల్లో దోబీఖానాలు నిర్మించి ఇవ్వాలని, బొగ్గును ప్రభుత్వమే సరఫరా చేయాలని, రజక కుటుంబాలకు స్థలం, ఇల్లు ఇవ్వాలని కోరారు. సమస్యల సాధనలో భాగంగా చేపట్టే జిల్లా వ్యాప్త ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆస్ట్రేలియాలో విద్యావకాశాలపై రేపు సదస్సు

లబ్బీపేట(విజయవాడ తూర్పు) : ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యావకాశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు సోమవారం ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు ఐడీపీ ఎడ్యుకేషన్ సొసైటీ కంట్రీ డైరెక్టర్ పియూష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని హోటల్ గేట్‌వేలో నిర్వహించే ఈ ఫెయిర్‌లో ఆస్ట్రేలియాలోని డైకల్, కెంట్, మెల్‌బోర్న్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొని అవగాహన కలిగించనున్నట్లు తెలిపారు.

నవంబర్ 5న ఎన్‌టీఎస్‌ఈ పరీక్ష

మచిలీపట్నం : రాష్ట్రస్థాయి నేషనల్ టాలెంట్ సెర్చ్ పరీక్షను నవంబరు 5వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు డీఈవో డి.దేవానందరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని గుర్తింపు విద్యాసంస్థలు, కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ విద్యాలయాల్లో 2017–18 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాసేందుకు అర్హులన్నారు. రూ.200 పరీక్ష ఫీజు చెల్లించాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు www.bseap.org లో సంప్రదించాలన్నారు.

రేపటి నుంచి సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్ షిప్



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి జి.శ్రీనివాసులు

స్పోర్ట్స్

విజయవాడ స్పోర్ట్స్: ఏపీ, జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈనెల 30వ తేదీ వరకు స్థానిక దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో 5వ సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.శ్రీనివాసులు చెప్పారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీల కోసం మూడు కోర్టులు సిద్ధం చేశామన్నారు. ఏడు రాష్ట్రాల నుంచి జట్లు పోటీల్లో పాల్గొంటాయన్నారు. రాష్ట్ర జట్లకు ఇప్పటికే ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులకు వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్ కార్యదర్శి సింహాద్రి రమేష్ పాల్గొన్నారు.

రేపు ఐజీఎంసీలో స్పోర్ట్స్‌డే క్రీడా పోటీలు

జాతీయ క్రీడా దినోత్సవాన్ని (ఈనెల 29) పురస్కరించుకొని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో సోమవారం హాకీ, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో బి.శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తిగల బాలబాలికలు 8008803116 నంబర్ ద్వారా పొందవచ్చు. ఈనెల 29న ఉదయం 7గంటలకు క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

29న అండర్–14,17 ఎస్‌జీఎఫ్ బాక్సింగ్ జట్ల ఎంపిక

జిల్లా అండర్–14, 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో బాక్సింగ్, తైక్వాండో బాలబాలికల జట్ల ఎంపికకు సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ కార్యదర్శి కె.శకుంతలాదేవి తెలిపారు. 30న నిడమానూరు జెడ్పీ హైస్కూల్‌లో యోగా, టెన్నికాయిట్, 31న మచిలీపట్నం ఆంధ్ర జాతీయ కళాశాలలో హాకీ జట్ల ఎంపిక జరుగుతుందన్నారు. ఆసక్తిగల బాలబాలికలు పాఠశాల ప్రధానోపాధ్యాయులచే ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ఆయా తేదీల్లో ఉదయం 9గంటలకు హాజరుకావాలని కోరారు.

సీబీఏ బాస్కెట్‌బాల్ టోర్నీ ప్రారంభం

కార్పొరేషన్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదిబాబు, అబ్దుల్ నజీర్ స్మారక బాస్కెట్‌బాల్ టోర్నీ శనివారం స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ప్రారంభమైంది. టోర్నీని డీఎస్‌డీవో బి.శ్రీనివాస్ ప్రారంభించగా, కార్యక్రమంలో జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బీసీఎస్ బోస్, కార్పొరేట్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, వి.రాజ్‌కుమార్, మెటిండా, ఆనంద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తొలి రోజు ఫలితాలు: సీబీఏ జట్టు 46–9 తేడాతో పీబీ సిద్ధార్థపై, 47–15 తేడాతో కేబీఎన్ కళాశాలపై గెలుపొందింది. నూజివీడు–1 జట్టు 33–23 తేడాతో వీఎస్ఆర్‌ఎఫ్‌సీ జట్టుపై, సీబీఏ జట్టు 46–14 తేడాతో గుడ్లవల్లేరు జట్టుపై, నిర్మలా స్కూల్ జట్టు 7–2 తేడాతో నలందపై, నూజివీడు–2 జట్టు 43–32 తేడాతో సీబీఏ(సి)పై, ఆంధ్ర లయోల కళాశాల జట్టు 43–15 తేడాతో కేబీఎన్‌పై, సీబీఏ(సీ) జట్టు 34–12 తేడాతో నిమ్రా కళాశాలపై, పీవీపీ జట్టు 16–14 తేడాతో గుడ్లవల్లేరుపై విజయం సాధించాయి.

నేడు శారదా కళాశాలలో ఓపెన్‌చెస్ టోర్నీ

స్థానిక శారదా కళాశాలలలో ఆదివారం ఓపెన్ చెస్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్ఆర్ చెస్ అకాడమీ కార్యదర్శి ఎన్ఎం ఫణికుమార్ తెలిపారు. ఆసక్తిగల వారు సొంత కిట్‌లతో ఉదయం 9గంటలకు హాజరుకావాలని కోరారు. 7396586593/9700775220 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

నేటి నుంచి అండర్–19 ఎస్‌జీఎఫ్ జట్ల ఎంపిక

ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఆదివారం నుంచి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాలబాలికల లాన్ టెన్నిస్ జట్ల ఎంపికకు సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ సీహెచ్.శేషు చెప్పారు. 29న బాక్సింగ్, తైక్వాండో, 31న ఫుట్‌బాల్ జట్ల ఎంపికకు సెలెక్షన్ ట్రయల్స్ జరుగుతాయన్నారు. ఆసక్తిగల బాలబాలికలు ఆయా తేదీల్లో ఉదయం 9గంటలకు హాజరుకావాలని కోరారు.

పద కవితకు నృత్య నీరాజనం

- వేడుకగా అన్నమయ్య పద నృత్య యజ్ఞం
- నాట్య గురువులకు సత్కారం



దీపాలతో నృత్యం చేస్తున్న చిన్నారులు (విజయనగరం)

విజయవాడ కల్చరల్:

అన్నమయ్య సంకీర్తనకు పట్టం, పద కవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తనలకు నృత్య నీరాజనం. కీర్తన వెంట కీర్తనలు, లయ విన్యాసాలు, చిరుమువ్వల సవ్వడిలో మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియం పరవశించిపోయింది. మువ్వగోపాల కల్చరల్ అకాడమీ, భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో శనివారం నిర్వహించిన అన్నమయ్య స్వరపరచి గానం చేసిన అన్నమయ్య పద నృత్య యజ్ఞం వేడుకగా జరిగింది. 125 కీర్తనలకు 350 మందికి పైగా వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన చిన్నారులు నృత్యాలను ప్రదర్శించారు. రాష్ట్రంలోని 13 జిల్లాలతోపాటు హైదరాబాద్, నిజామాబాద్, బరంపురం నుంచి వచ్చిన కళాకారులు నృత్య యజ్ఞంలో పాల్గొన్నారు. నృత్య యజ్ఞాన్ని అన్నమయ్య వారసులు తాళ్ళపాక సందీప్ కుమార్, శేషాధర రవికుమార్ ప్రారంభించారు, కార్యక్రమాలను మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు ఎన్.అరుణ కల్యాణి, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాదరావు, కార్యదర్శి మధుకిరణ్ నిర్వహించారు. పాల్గొన్న చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందించారు.

పదకవితకు ఆద్యుడు అన్నమయ్య

పద కవితకు ఆద్యుడు తాళ్ళపాక అన్నమాచార్యులని సిద్ధేంద్రయోగి కళాపీఠం(కూచిపూడి) ప్రిన్సిపల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి వివరించారు. కూచిపూడి నాట్యానికి అన్నమయ్య సంకీర్తనలకు దైవదత్తమైన అనుబంధం వుందన్నారు. నృత్యాలకు అనుకూలంగా అన్నమయ్య కీర్తనలుంటాయని వివరించారు. కార్యక్రమానికి విద్యావేత్త నాదెండ్ల పావన మురళీకృష్ణ అధ్యక్షత వహించారు.న్యాయవాది విద్యావేత్త కొల్లు నాగేశ్వరరావు, శర్మలతోపాటు న్యాయవాది యాబలూరి లోకనాథ శర్మ తదితరులు పాల్గొన్నారు.



మయూరి నృత్యాలయం(విజయనగరం) విద్యార్థినుల శ్రీనివాస కళ్యాణం నృత్యరూపకం

జీవన సాఫల్య పురస్కారాలు

నిరంతరాయంగా కూచిపూడి నాట్యవైభవాన్ని చాటిన నాట్యాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి, వేదాంతం రాధేశ్యాం, వేదాంతం పార్థసారధి, వేదాంతం పాండురంగ శర్మకు జీవిత సాఫల్య పురస్కారాలను అందించారు.అన్నమయ్య ప్రత్యేక పురస్కారాన్ని అన్నమయ్య వారసులు తాళ్ళపాక శేషాధర రవికుమారాచార్యులకు, కూచిపూడి నాట్యకిరణం పురస్కారాన్ని వేదాంతం సత్య శ్రీనివాస వాగ్దేవీ ప్రసాద్‌కు అందించారు. వీటితోపాటు కళాకారులకు కళాపురస్కారాలు, కళాపోషకులకు అన్నమయ్య విశిష్ట పురస్కారాలు అందించారు.



నాట్యాచార్యులను సత్కరించిన నిర్వాహకులు



కుండలపై నృత్యం చేస్తున్న ఎట్కిన్‌సన్ స్కూల్ (విజయవాడ) విద్యార్థినులు

దుర్గమ్మ సేవలో గవర్నర్ నరసింహన్



గవర్నర్ నరసింహన్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ట్రస్టు బోర్డు సభ్యులు

ఇంద్రకీలాద్రి(విజయవాడ) : తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ శనివారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన గవర్నర్ నరసింహన్‌కు ఆలయ ఏఈవోలు అచ్యుతరామయ్య, ప్రసాద్, తిరుమలరావు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు శంకర్‌బాబు, ధర్మారావు, సూర్యలత, పద్మశేఖరరావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

శివగిరిని సందర్శించిన సౌత్ కొరియా కార్టూనిస్ట్ జియంగ్ జాసీ



శివగిరిపై పూజలు చేస్తున్న సౌత్ కొరియాకు చెందిన జియంగ్ జాసీ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): స్థానిక శివగిరిపై ఉన్న 32 అడుగుల పంచముఖ శివలింగాన్ని శుక్రవారం ఉదయం సౌత్ కొరియాకు చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ జియంగ్ జాసీ సందర్శించారు. వినాయక చవితి సందర్భంగా మహాశివలింగానికి, అష్టదశశక్తి పీఠాలకు ఆమె కుంకుమార్చన చేశారు. శివగిరి క్షేత్ర వ్యవస్థాపకులు మల్లికార్జున శర్మ ఆమెకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఇండియాలోని ఆధ్యాత్మిక ప్రదేశాల సందర్శనలో భాగంగా ఆమె శివగిరికి విచ్చేశారని తెలియజేశారు. శివగిరిని సందర్శించడం తనకు చాలా సంతోషంగా ఉందని త్వరలో కుటుంబ సభ్యులతో కూడా కలిసి శివగిరి సందర్శిస్తానని తెలిపారు.

జీవో 64 రద్దు చేసేంతవరకు ఉద్యమం

- ఏజీ విద్యార్థులకు రైతు నాయకుల సంఘీభావం
- ఫలించని యూనివర్సిటీ యంత్రాంగం చర్చలు



దీక్షలో ఉన్న ఏజీ విద్యార్థులకు సంఘీభావం తెలియజేస్తున్న రైతు నాయకులు

బాపట్ల టౌన్ : జీవో 64ను రద్దు చేసేంత వరకు ఉద్యమాలు నిలుపుదల చేసేది లేదని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న విద్యార్థులను శనివారం యూనివర్సిటీ ఏజీ డీన్, స్టూడెంట్స్ ఎఫైర్స్‌డీన్, ఏజీ ఇంజినీరింగ్ డీన్‌లు కలిసి వారితో చర్చలు జరిపారు. తమకుగుర్తింపు లేకుండా చేస్తున్న జీవోను తక్షణమే రద్దు చేయాలని, లేని పక్షంలో తాము చదివే చదువులకు విలువ ఉండదని ముక్తకంఠంతో చెప్పారు.

విద్యార్థులకు రైతుసంఘం నాయకుల సంఘీభావం

తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలని కోరుతూ గత 25 రోజులుగా వ్యవసాయ కళాశాల ముందు ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులకు శనివారం రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు గురవయ్య, జిల్లా కార్యదర్శి ఏవీవీ ప్రసాద్ కలిసి తమ సంఘీభావం తెలియజేశారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా చాగంటి



చాగంటి శ్రీనివాసరావు

చిలకలూరిపేటరూరల్ : ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడికి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించినట్లు విద్యాశాఖ అధికారి కె.శ్రీలక్ష్మి చెప్పారు. విద్యావనరుల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. మండలంలోని వేలూరు పంచా యతీ పరిధిలోని తిమ్మరాజుపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చాగంటి శ్రీనివాసరావు జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్టు ఉత్తర్వులు అందాయన్నారు. సెప్టెంబర్ ఐదో తేదీన న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా శ్రీనివాసరావు ఈ అవార్డును స్వీకరించనున్నట్టు చెప్పారు. ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమానుకు చెందిన చాగంటి 1996లో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారని, అనంతరం తెనాలి మండలం కంచర్ల, చిలకలూరిపేట మండలం మురికిపూడి, మానుకొండవారిపాలెం గ్రామాల్లో విధులు నిర్వహించారన్నారు. 2012లో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై 2013 గణతంత్ర వేడుకల్లో నాటి కలెక్టర్ సురేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారన్నారు. 2016లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును అందించారన్నారు.

మదర్ థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డుల ప్రదానోత్సవం



వివిధ రంగాల్లో విశేష కృషిచేసిన ప్రముఖులకు అవార్డులు అందజేస్తున్న నిర్వాహకులు

గాంధీనగర్(విజయవాడ) : మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డ్స్–2017 ప్రదానోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్, ఫిలంత్రోఫిక్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగింది. తొలుత మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వివిధ రంగాల్లో విశేష కృషిచేస్తున్న వారికి నేషనల్ ఫెలోషిప్ అవార్డు ప్రదానం చేశారు. అవార్డు అందుకున్న వారిలో డా. తుర్లపాటి పట్టాభిరాం (స్కోర్‌మోర్ ఫౌండేషన్), కె.సుబ్రహ్మణ్యవరప్రసాద్ (రంగస్థలనటులు), చొప్పల విజయకుమారి (సర్పంచ్), డాక్టర్ పి.కృష్ణంరాజు (నాడీ వైద్యం), డాక్టర్ ఎం.సత్యనారాయణ (హెల్త్‌కేర్ ఫౌండేషన్), జి.కె.బాబు (చారిటబుల్ ట్రస్ట్), కొండా పల్లవి (బహుముఖ ప్రజ్ఞాశీలి), ఎం.సత్యనారాయణ (సామాజికవేత్త), ఎ.నరేంద్రకుమార్ (ఆదరణాలయం), వై.విజయసాయికుమార్ (సాయి ఆర్గనైజేషన్), మహమ్మద్ ఖాసిం (సామాజికవేత్త), ఎం.నాగకళ్యాణి (సామాజికవేత్త) ఉన్నారు. వీరికి ఫిలంత్రోఫిక్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ ఎ.రాజా, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు, సీనియర్ జర్నలిస్ట్ గంటా విజయకుమార్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఏపీ క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్ సీఈవో డాక్టర్ డి. విజయ్‌భాస్కర్, పిళ్లా ప్రసాద్, మేదర సురేష్‌కుమార్, ప్రెస్‌క్లబ్ సంయుక్త కార్యదర్శి కొండా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మహేశ్, మైలవరం


టి.సుహాస్, సత్యనారాయణపురం


శ్రీరామసుబ్బారావు, ఎస్ఎన్‌పురం


కె.నరేశ్, వెల్లటూరు



సీహెచ్ వైష్ణవి, విద్యాధరపురం


పీటా హరీశ్, మైలవరం


ఆర్.మౌనిక, విజయవాడ


తాడికొండ ప్రదీప్ గంపలగూడెం



సెల్ఫీ విత్ గణేశా

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి **ఈ-సిటీ** (గవర్నర్‌పేట, విజయవాడ) అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి **9705004927**కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.

రూ 15,000/-

బహుమతులు గెలుచుకోండి

సాక్షి



రుచి, ఆరోగ్యం సమపాళ్లలో అందించే

సాక్షి హెల్దీ కిచెన్స్‌కు

మీకిదే ఆహ్వానం



నోరూరించే వంటకాలు అందరికీ ఇష్టమే. రుచితో పాటు ఆరోగ్యమూ అవసరమన్న విషయం అందరూ గుర్తించారు. రుచి, ఆరోగ్యం మేళవించిన ఆహారాన్నే అందరూ కోరుకుంటున్నారు. రుచి, ఆరోగ్యం సమపాళ్లలో మేళవించి అతి తక్కువ నూనెతో మీ కుటుంబ సభ్యులు అందరూ వాహ్వా అనిపించే వంటకాల తయారీలో మీకు శిక్షణ ఇచ్చేందుకు 'సాక్షి మీడియా గ్రూప్' మరియు 'ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్' సంయుక్తంగా 'సాక్షి హెల్దీ కిచెన్స్' పేరుతో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించాయి. రండి, ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోండి. ఈ ఉచిత శిక్షణలో పాల్గొని రుచి, శుచి, ఆరోగ్యాల సమ్మేళనంగా వంటకాలు చేయడంలో శిక్షణ పొందండి.

లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు

ప్రవేశం ఉచితం

చెఫ్ : పి.సురేష్‌బాబు,
హెచ్ఓడీ, రూట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్

ఈ శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ 'ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్' వారిచే ఉచిత కానుకలు

తేదీ : **27-08-2017**
(ఆదివారం) సమయం
ఉ.10 నుంచి మ.1గంట వరకు

ది కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్, చంద్రమౌళీపురం, బెంజిసర్కిల్, విజయవాడ

నేడే రిజిస్టర్ చేసుకోండి. సీట్లు పరిమితం
రిజిస్ట్రేషన్‌లకు సంప్రదించండి
95055 55020
96663 72301

శిక్షణకు వచ్చే వారందరూ పాస్‌పోర్టు సైజు ఫొటో తీసుకురావాలి

హామీలు విస్మరించిన సీఎం చంద్రబాబు

అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని చంద్రబాబు విస్మరించారని పలువురు వక్తలు విమర్శించారు. అగ్రిగోల్డ్ ఆస్తులను తెగనమ్మి బాధితుల సొమ్ము చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల సొమ్ము చెల్లించాలని కోరుతూ అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేపట్టిన బస్సు యాత్ర శనివారం విజయవాడ చేరుకుంది. నగరంలో బాధితులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లెనిన్‌సెంటర్‌లో బహిరంగ సభ జరిపారు. సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు సొమ్ము చెల్లించేందుకు చంద్రబాబుకు చేతులు రావడం లేదని మండిపడ్డారు. సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ బాధితుల ఆందోళనతో దిగివచ్చిన చంద్రబాబు ప్రభుత్వం సంస్థ ఆస్తులను తెగనమ్మి బాధితులకు చెల్లిస్తామని, అసెంబ్లీ సాక్షిగా వాగ్దానం చేశారన్నారు. ఈ హామీ ఇచ్చి ఆర్నెళ్లు గడిచినా ఏ ఒక్కరికీ రూపాయి కూడా రాలేదని పేర్కొన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు మాట్లాడుతూ బాధితుల సొమ్ముతో సంస్థ ఆస్తులను కూడగట్టిందన్నారు. సభలో మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ఆప్ నాయకులు పోతిన వెంకటరామారావు, జనసేన నాయకులు పోతిన వెంకటమహేష్, మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుపతిరావు, విశ్వనాథ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, డిపాజిట్‌దారులు, ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


అగ్రిగోల్డ్ బస్సుయాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

సాక్షి
Weekend
Sunday
27 August 2017
10-11



తాము తయారుచేసిన విగ్రహాల వద్ద కాటూరి రవిచంద్ర, వెంకటేశ్వరరావు


ఎందరో మహానుభావులు

భగత్‌సింగ్, ఛత్రపతి శివాజీ, ఝాన్సీరాణి, టిప్పు సుల్తాన్ నుంచి రాజా వడయార్, పింగళి వెంకయ్య వరకు, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్, వల్లభబాయ్ పటేల్ వరకూ, మోక్షగుండం విశ్వేశ్వరయ్య నుంచి సుబ్రహ్మణ్య భారతి, ఎంజీఆర్, ఎన్టీఆర్ వరకూ మొత్తం 34 మంది భారత ప్రముఖుల విగ్రహాలను ఒకచోట చూసే అవకాశం నిజంగా అద్భుతం కదూ! స్థానిక సూర్య శిల్పశాల యువ శిల్పకారుడు కాటూరి రవిచంద్ర కారణంగా ఇది సాధ్యమైంది. స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజి రోడ్డులోని వీరి శిల్పశాల పక్కనే కొలువుదీర్చిన ఈ విగ్రహాలను స్థానికులు చూసి ఆశ్చర్యపోతున్నారు. బెంగళూరు రాజరాజేశ్వరినగర్‌లోని జేపీ పార్కులో ప్రతిష్టించేందుకు సిద్ధంచేసిన విగ్రహాలివి. అక్కడి ఎమ్మెల్యే మునిరత్నం నిర్ణయించి, సూర్య శిల్పశాలకు ఆర్డరిచ్చి తయారుచేయించారు. ఈ ఫైబర్ విగ్రహాలను శనివారం బెంగళూరు తరలించారు. దీనికిముందు ఆయా విగ్రహాలను ఇలా ప్రదర్శించారు. ఈ అవకాశం తెలుగు రాష్ట్రానికి చెందిన తమకు లభించటం ఆనందంగా ఉందని రవిచంద్ర, శిల్పశాల వ్యవస్థాపకుడు కాటూరి వెంకటేశ్వరరావు చెప్పారు. – తెనాలి

Trend

సమయం ఎవరికైనా విలువైనదే. కొన్ని సందర్భాల్లో దాన్ని ఎలా కొనసాగించాలి. ఖాళీ సమయాల్లో ఏం చేయాలి?.. అని ఆలోచించినప్పుడు ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ప్రస్తుతం నగరంలో పిల్లల దగ్గర నుంచి యువతరం, మహిళలు ఇలా చాలామంది స్పిన్నర్స్‌తో గడుపుతూ ఆ లోటును భర్తీ చేసుకుంటున్నారు. ఒకవైపు ఆటవిడుపు గానూ, మరోవైపు సరదాగానూ ఉండే ఈ పరికరం ఖరీదు కూడా తక్కువే కావడంతో ఇప్పుడు అందరికీ ఇదో ట్రెండ్. రూ.30 నుంచి రూ.1,000 వరకూ ఇవి అందుబాటులో ఉన్నాయి.

– గుంటూరు వెస్ట్



సమయాన్ని స్పిన్ చేద్దాం



స్పిన్నర్స్ అంటే..

ఇంతకీ స్పినర్స్ అంటే బొటన వేలి మధ్య వేలు (మిడిల్ ఫింగర్) మధ్యన పెట్టుకుని గిర్రున తిప్పితే చాలా సమయం వరకూ అది ఆగకుండా తిరుగుతుంది. చిన్న బేరింగ్ సహాయంతో ఇది తిరుగుతుంది. ఆడే వారికే కాదు చూసే వారికీ సరదాగా అనిపించడం దీని ప్రత్యేకత. ప్రయాణ సమయాల్లో, తీరిక వేళల్లో వీటిని ఎక్కువ ఉపయోగిస్తున్నారు.

అందుబాటులో
అనేక రకాలు

స్పిన్నర్స్‌లో వివిధ రకాలు ఉన్నాయి. మూడు చక్రాలు, నాలుగు చక్రాల స్పిన్నర్స్ మార్కెట్‌లో లభిస్తున్నాయి. ప్లాస్టిక్ దగ్గర నుంచి ఇత్తడి, స్టీలు, బ్రాంజ్ ఇలా అనేక రకాల మెటీరియల్స్‌లో లభిస్తున్నాయి. రాత్రివేళ లైట్లు వెలిగేవి కూడా ఉన్నాయి. పిల్లల కోసం స్పైడర్ మ్యాన్, బొమ్మల రూపాల్లోనూ అందుబాటులోకి తెస్తున్నారు. రకరకాల ఆకారాల్లో లభించడంతో అందరు కొంటున్నారని వ్యాపారులు చెబుతున్నారు.

ఉపయోగాలు

స్పినర్స్‌తో కొన్ని ఉపయోగాలు ఉన్నాయంటున్నారు. దీంతో కొంతసేపు ఆడుకుంటే మానసిక ఒత్తిడి తగ్గిపోతుందంటున్నారు. సిగిరెట్ తాగేవారు కూడా చేతివేళల్లో సిగిరెట్ బదులు స్పిన్నర్స్ పెట్టుకుని తిప్పుతుంటే కొంత సమయాన్ని తేలిగ్గా దాటేయొచ్చు. దీంతో కొంత ఏకాగ్రత, చేతివేళ్లకు కొంత వ్యాయామం కూడా లభిస్తుంది. అదే పనిగా సెల్ ఫోన్ వాడేవారు దీనిని ఉపయోగిస్తే బాగుంటుందని, ఫోన్ వాడకం కొంతవరకు తగ్గించవచ్చని చెబుతున్నారు. వీటితో నష్టం కూడా లేకపోలేదు. ఎక్కువగా స్పిన్ చేయడం వల్ల ముఖానికి తగిలి గాయాలైన సంఘటనలు కూడా ఉన్నాయి.



సమయం ఇట్టే గడిచిపోతుంది

స్పిన్నర్‌తో కాలక్షేపం చేయడం వల్ల పెద్దగా బోర్ అనిపించడం లేదు. యువత అధికంగా వీటిని కొంటున్నారు. పిల్లలకు కూడా ఇది మంచి ఆటవస్తువు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆనందం పొందుతారు. ఇతర దేశాలకు చెందిన స్పిన్నర్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

– శ్రీనివాసరెడ్డి, గుంటూరు



బన్నీ చేతిలో స్పిన్నర్

డీజే-దువ్వాడ జగన్నాథమ్ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో బన్నీ చేతిలో ఈ స్పిన్నర్ కనిపించింది. అదే కాదు చాలా వేడుకల్లో ఆయన స్పిన్నర్‌తో ఆడుకుంటూ కనిపించారు. అప్పడప్పుడు షూటింగ్ సమయాల్లోనూ ఆయన దీనిని వినియోగిస్తున్నారు. మహేశ్‌బాబు కుమారుడు గౌతమ్ కూడా స్పిన్నర్‌తో ఆడుకుంటున్న దృశ్యాలు యూట్యూబ్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. దీంతో ఈ వస్తువుపై యూత్ ఎక్కువ ఆసక్తి పెంచుకుంటోంది.

జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన భారీ గణనాథుడి విగ్రహాన్ని చూసేందుకు తరలివచ్చిన భక్తులు





గణనాథం.. నమామ్యహం

డూండీ గణేష్ సేవాసమితి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గాంధీనగర్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో మట్టితో నిర్మించిన 72 అడుగుల గణనాథుడికి శుక్రవారం పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకే వేదమంత్రాల మధ్య పండితులు వాస్తుపూజ జరిపారు. నవగ్రహాలను ఆవాహన చేస్తూ అగ్నిప్రతిష్ట చేశారు. ఉదయం భక్తుల సంఖ్య తక్కువగానే కనిపించినా.. సాయంత్రం భక్తుల రద్దీ పెరిగింది. శుక్రవారం నాటి కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు, మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శనివారం పూజా కార్యక్రమాలు ఉదయం 8 గంటలకే ప్రారంభమయ్యాయి. రుషి పంచమి సందర్భంగా పరాశరం పట్టాభిరామాచార్యులు పర్యవేక్షణలో మహశని దోష నివారణ యజ్ఞం నిర్వహించారు. ఉభయదాతలకు తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్రం జరిగిన పూజా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీకాంతం పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గడ్డం రవి, వ్యవస్థాపకుడు పారేపల్లి రాకేష్‌తోపాటు సమితి సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కాగా, సత్యనారాయణపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో వినాయక చవితి పూజలు జరిగాయి.

– విజయవాడ కల్చరల్



ప్రేమను వదులుకోలేక..

రహీంకు విజయవాడ ఆటోనగర్‌లో వల్కనైజింగ్ షాపు ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొద్దినెలల క్రితం పావురాల పెంపకం ఆపేశాడు. వాటి పోషణ బరువై మిన్నకుండిపోయాడు. కానీ, పావురాల జ్ఞాపకాలు మరవలేక నిత్యం కలత చెందేవాడు. వారం గడవక ముందే మళ్లీ వాటిని తెచ్చి పెంచడం ప్రారంభించాడు. ఎప్పటికీ అవే తన జీవితం అంటున్నాడు.

అ..దృష్టం.. అంటే మనం చూడలేనిదని అర్థం. లక్ అనేది ఎదురుగా కనిపించదు గానీ, అది ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. కానూరులోని సనత్‌నగర్‌కు చెందిన రహీం అదృష్టాన్ని మాత్రం మొదట్లో అంతా అరిష్టమన్నారు. పావురాల పెంపకం మంచిదికాదని చెప్పారు. కానీ, ఇప్పుడు ఆయన పావురాల స్పెషలిస్టు. ఒకటి కాదు.. రెండు కాదు.. 100కుపైగా 50జాతుల పావురాలు అదృష్టాన్ని తెచ్చి ఆయన ఒళ్లో వాల్చాయి.

- శాంతి కపోతాలు ఆయన ప్రియనేస్తాలు..
- 50 జాతుల పావురాలు వందకు పైగా పెంపకం
- కన్నబిడ్డల్లా సాకుతున్న పెనమలూరుకు చెందిన రహీం

ప్రేమ పావురం









పెనమలూరు : సాధారణంగా మనిషి చప్పుడు వినపడగానే పావురాలు రివ్వున ఎగిరిపోతాయి. కానూరు సనత్‌నగర్ పెద్ద మసీదు రోడ్డులో ఉంటున్న షేక్ అబ్దుల్ రహీం (35) వస్తే మాత్రం ఒళ్లో వచ్చి వాలతాయి. ఇల్లు చిన్నదే అయినా ఆయన కుటుంబం మాత్రం పెద్దదే. భార్య షాహీనా, పిల్లలు అమానుల్లా, షాఫియా, షాజియాతో పాటు వందకుపైగా పావురాలు ఉంటున్నాయి. ఇంటిపైన పావురాలకు ప్రత్యేకంగా షెడ్డువేసి వాటికి గూడు ఏర్పాటుచేశారు. రహీం తన ఐదో ఏట నుంచే పావురాలను చూసి వాటిపై ప్రేమ పెంచుకున్నాడు. తాత అమానుల్లా అతనిని ప్రోత్సహించాడు. ఆ తరువాత తండ్రి అబ్దుల్‌సలాం కూడా రహీంకు సహకరించడంతో 30 ఏళ్లుగా వాటిని పెంచుతున్నాడు. ఆ తరువాత విజయవాడలోని శేషసాయి కల్యాణమండపంలో 2004లో జరిగిన ఎగ్జిబిషన్ ఆయన జీవితాన్నే మార్చేసింది. లబ్బీపేటకు చెందిన అక్రమ్ దేశవిదేశాలకు చెందిన పావురాల ఎగ్జిబిషన్ పెట్టగా, వాటిని చూసేందుకు వెళ్లాడు. పావురాలపై రహీం ఆసక్తిని గమనించిన అక్రమ్ విలువైన రెండు పక్షి రకాలను ఆయనకు బహుమతిగా ఇచ్చారు. ఇక అప్పటి నుంచి పావురాలను పెంచాలన్న ఆసక్తి రహీంలో మరింత పెరిగింది. ప్రస్తుతం వాట్సప్, ఫేస్‌బుక్ ద్వారా రకరకాల పావురాలను బుక్ చేసుకుని తెచ్చి పెంచుతున్నారు.

అందరి సహకారంతో..

అందరి సహకారంతో పావురాలు పెంచుతున్నాను. స్థానికంగా ఉన్న వైద్యులు కూడా మందులు ఉచితంగా ఇస్తున్నారు. నాకు ఓపిక ఉన్నంత కాలం పావురాలు పెంచుతూనే ఉంటా. ఇప్పుడిప్పుడే శుభ కార్యాలకు పావురాలను తీసుకువెళ్తున్నాను. ఆర్థిక ఇబ్బంది కొంత తగ్గింది. – రహీం



పావురాలకు కేరాఫ్..

రహీం వద్ద 50 రకాలు పావురాలు ఉన్నాయి. వాటిలో హనాపొటర్, రివర్సింగ్, నార్విచ్, మ్యాక్ పొటర్లు ఉన్నాయి. అలాగే, షీల్డుపొటర్, పెన్సిల్ పొటర్, లిల్లీ పొటర్, అమెరికన్ ఫాల్టీల్, ఇండియన్ ఫాల్టీల్, షీల్డ్ ఫాల్టీల్, ఫ్రిల్‌వ్యాక్, జాకోవిల్, జర్మన్‌నన్.. ఇలా ప్రపంచ దేశాలకు చెందిన అనేక రకాల పావురాలను ఆయన పెంచుతున్నాడు. నెమలిలా పురివిప్పడం, గొంతు కింద బెలూన్ రావడం, జుట్టు ఉంగరాల్లా ఉండటం, చిలకముక్కు పావురాలు, కోడిరూపంలో ఉండే పావురాలు ఇలా అనేక రకాలు రహీం వద్ద ఉన్నాయి.

కొత్త తరహా వ్యాపారం..

పావురాల పెంపకం ఆర్థిక భారం కావడంతో రహీం కొత్తతరహా వ్యాపారానికి శ్రీకారం చుట్టాడు. తాను పెంచుకుంటున్న పావురాళ్లను శుభకార్యాలకు తీసుకెళ్లి వాటితో ప్రదర్శన ఇప్పిస్తున్నాడు. స్టేజిపై ఉంచి వాటి అందాలను చూపిస్తున్నాడు. ఇలా వచ్చిన సొమ్ముతో ఆర్థికంగా వెసులుబాటు కలగడంతో పాటు పావురాళ్లకు మేత, వ్యాధులు రాకుండా మందులు ఏర్పాటు చేస్తున్నాడు. రహీం వద్ద ఉన్న పావురాళ్ల జత రూ.15వేలు పలుకుతున్నా.. వాటిని విక్రయించే ప్రసక్తే లేదని చెబుతున్నాడు.

